



# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 02-10-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 19 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## నేరడి వద్ద బ్యారేజీ నిర్మాణం కోసం చర్యలు తీసుకోండి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో అధికారులు పోలవరం ప్రాజెక్ట్ పనుల ప్రగతిని సీఎం జగన్‌కు వివరించారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన దిగువ కాపర్ డ్యాం పనులు, కెనాల్స్‌కు కనెక్టివిటీ అంశాలపై సమీక్షలో చర్చించారు. గ్యాప్ 3 కాంక్రీట్ డ్యామ్ పనులు పూర్తి చేశామని అధికారులు తెలిపారు. వచ్చే ఖరీఫ్ నాటికి కాల్వల ద్వారా నీరందించేందకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. ఈసీఆర్ఎఫ్ పనుల ప్రారంభానికి ప్రణాళిక సిద్ధం చేశామని అధికారలు సీఎం జగన్‌కు వివరించారు.

ఆర్ అండ్ ఆర్ పనులపై కూడా సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి 2,033 కోట్ల రూపాయలకు పైగా నిధులు రావాల్సి ఉందని అధికారులు సీఎం జగన్‌కి తెలిపారు. ఈ క్రమంలో కేంద్ర నిధులు త్వరగా వచ్చేలా చూడాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

**ఇతర ప్రాజెక్ట్‌లపై సీఎం జగన్ సమీక్ష**

రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్ట్‌ల ప్రగతిపై కూడా సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు బ్యారేజీ పనులు పూర్తి చేశామని.. నవంబర్‌లో ప్రారంభోత్సవానికి సిద్ధమని అధికారులు వెల్లడించారు. అవుకు టన్నెల్ నిర్మాణంలో గణనీయ ప్రగతి సాధించామని.. వచ్చే ఆగస్టు నాటికి టన్నెల్ పూర్తి చేసి నీటిని ఇస్తామని అధికారులు తెలిపారు.

**వెలిగొండ ప్రాజెక్ట్ పనులపై సమీక్ష**

వెలిగొండ ప్రాజెక్ట్ పనులపై సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. రెండో టన్నెల్ పనులు వేగవంతం చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. వంశధార స్టేజ్-2 పనులు వచ్చే మే నాటికి పూర్తి చేస్తామని తెలిపారు అధికారులు. నేరడి వద్ద బ్యారేజీ నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాల్సిందిగా సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఒడిశా రాష్ట్రంతో చర్చల కోసం చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ సూచించారు. తోటపల్లి బ్యారేజీ కింద వచ్చే ఖరీఫ్ నాటికి నీటిని

తరువాయి 2లో..

## సీఎం జగన్‌ను కలిసిన సీఎస్ సమీర్ శర్మ, ఆదిత్యనాథ్ దాస్



అమరావతి: ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ భేటీలో ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన ఆదిత్యనాథ్ దాస్ కూడా పాల్గొన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ సమీర్ శర్మ గురువారం బాధ్యతలు స్వీకరించగా, ఆదిత్యనాథ్ దాస్ ఈ రోజు ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా బాధ్యతలు స్వీకరించనున్నారు.





## ఈనెల 7 నుంచి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

చిత్తూరు: తిరుమల తిరుపతి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఈ నెల 7 నుంచి 15 వరకు జరుగుతాయని టీటీడీ అధికారులు తెలిపారు. కోవిడ్ కారణంగా ఈసారి కూడా శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఏకాంతంగానే జరుగుతాయని అధికారులు వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 11న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించనున్నారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలలో సీఎం జగన్ పలు అభివృద్ధి కార్యక్రమాలు.. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ క్రమంలో సీఎం జగన్ అలిపిరి వద్ద నూతనంగా నిర్మించిన గోమందిరంను ప్రారంభించనున్నారు. పాత బర్డ్ హాస్పిటల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. అలానే శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానెల్ కన్నడ, హిందీ భాషలలో ప్రారంభించనున్నారు. తిరుమలలో స్వామివారి ప్రసాదాల తయారీకి నూతనంగా నిర్మించిన బూందీ పోటు నిర్మాణాన్ని కూడా ప్రారంభించనున్నారు.

### ఏపీలో రూ.1,750 కోట్లతో ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొచ్చిన

## కైనెటిక్ గ్రీన్ ఎనర్జీ



తాడేపల్లి: ఏపీలో రూ. 1,750 కోట్లతో ఎలక్ట్రిక్ టూ వీలర్స్, త్రీ వీలర్స్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ బ్యాటరీ మ్యానుఫ్యాక్చరింగ్, బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్స్ ఏర్పాటుచేసేందుకు కైనెటిక్ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ముందుకొచ్చింది. దీనిలో భాగంగా కైనెటిక్ గ్రీన్ ఎనర్జీ అండ్ పవర్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ సీఈవో సులజ్జ ఫిరోదియా మొత్వాని, కో-ఫౌండర్ రితేష్ మంత్రి శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. విశాఖలో బ్రాండెడ్ ప్రీమియం ఎలక్ట్రిక్ వెహికల్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు కైనెటిక్ గ్రీన్ ఎనర్జీ ఆసక్తి కనబరిచింది. ఇప్పటికే పూణే సమీపంలోని అహ్మద్‌నగర్‌లో నెలకు 6,000 ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి సామర్థ్యం కల ప్లాంట్‌ని ఏర్పాటు చేసింది. అలానే రాష్ట్రంలో

తరువాయి 2లో..

## ఏపీ ఐసెట్, ఈసెట్ ఫలితాలు విడుదల




అమరావతి: ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశానికి సంబంధించిన ఏపీ ఐసెట్- 2021, ఏపీ ఈసెట్ 2021 ఫలితాలు శుక్రవారం విడుదల అయ్యాయి. విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఈ ఫలితాలను విడుదల చేశారు. మంగళగిరిలోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉదయం 11కి ఫలితాలను విడుదల చేశారు. ఐసెట్ ఫలితాల్లో 34,789 (91.27 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఈసెట్ ఫలితాల్లో 29,904 (92.53శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. సెప్టెంబర్ 17, 18 తేదీల్లో ఐసెట్, 19న ఈసెట్ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. విద్యార్థులు అడ్మిట్ కార్డు నంబర్, పాస్‌వర్డ్ ఎంటర్ చేసి https://education.sakshi.com లో ఫలితాలు చూడవచ్చు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. రికార్డు స్థాయిలో ఏపీ ఇంజనీరింగ్ సెట్, ఐసెట్ ఫలితాలను ప్రకటిస్తున్నామని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఐసెట్‌కు 42 వేల ధరఖాస్తు చేసుకున్నారని, 38 వేలమంది హాజరవ్వగా, 34789 మంది అర్హత సాధించారని పేర్కొన్నారు. దాదాపు 91 శాతం మంది అర్హత సాధించారని, పరీక్షా ఫలితాలని రేపటి నుంచి విద్యార్థులకి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. అదే విధంగా ఎంబీఏ, ఎంసీఏలలో ప్రవేశాలకి నిర్వహించిన ఐ సెట్ అడ్మిషన్ల ప్రక్రియ త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ 19న ఏపీ ఇంజనీరింగ్ సెట్ నిర్వహిస్తే పది రోజుల్లోనే ఫలితాలు ప్రకటిస్తున్నామన్నారు. ఇంజనీరింగ్ సెట్ నిర్వహించిన

తరువాయి 2లో..


## ఏపీలో కొత్తగా 809 కరోనా కేసులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. గడిచిన 24 గంటల్లో ఏపీలో 56,463 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 809 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. 24 గంటల్లో కరోనా బారిన పడి 10 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 14186 కు చేరింది. ఒకరోజులో 1,160 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19,89,391 మంది ఏపీలో డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ శుక్రవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ప్రస్తుతం 11,142 కరోనా కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దీంతో రాష్ట్రంలో పాజిటివ్ కేసుల సంఖ్య 20,51,133 కు చేరింది. ఏపీలో ఇప్పటివరకు 2,83,50,167 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 20,25,805 మంది కరోనా నుంచి కోలుకున్నారు.






## వన్‌టైమ్ సెటిల్‌మెంట్ స్కీమ్, జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంనకు సంబంధించి లబ్ధిదారుల ఇంటింటి సర్వే నిర్వహించాలి




విశాఖపట్నం : వన్ టైమ్ సెటిల్ మెంట్ స్కీమ్, జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంనకు సంబందించి లబ్దిదారుల ఇంటింటి సర్వే నిర్వహించాల్సిందిగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో గృహ నిర్మాణాల రుణాల కు సంబందించి వన్ టైమ్ సెటిల్ మెంట్ స్కీమ్ పై లబ్దిదారులకు తెలియజేసి వారు ఉపయోగించుకొనేలా అవగాహన కల్పించాలన్నారు. నాలుగు రకాల ఎ, బి, సి, డి కేటగిరీల లబ్దిదారులు అర్హులన్నారు. గ్రామీణ , మున్సిపాలిటీ, కార్పోరేషన్ వారిగా అర్హులైన లబ్దిదారులను గుర్తించాలన్నారు. సచివాలయాల పరిధిలో గల వాలంటీర్లు ఇంటింటి సర్వే చేసి నివేదికను పంచాయితీ సెక్రెటరీలకు అందజేయాలన్నారు. అనంతరం సంబంధిత నివేదికను డిజిటలైజేషన్ చేయాల్సి ఉంటుందన్నారు. అక్టోబరు 7వ తేదిన వై.ఎస్.అర్ ఆసరా రెండవ విడత కార్యక్రమాన్ని రాష్ట్రముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. 17వ తేది వరకు 10 రోజుల పాటు జిల్లా , నియోజక వర్గ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, లబ్దిదారులకు ప్రభుత్వం అందజేసే పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. రెండవ తేది శనివారం జిల్లా వ్యాప్తంగా వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శతశాతం లక్ష్యాలను

తరువాయి 2లో..



# అల్లు రామలింగయ్య శతదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కె.కె రాజు



విశాఖపట్నం: ఆర్ కె బీచ్ రోడ్డు వద్ద గల దివంగత అల్లు రామలింగయ్య విగ్రహం వద్ద రాఘవ ఆధ్వర్యంలో కీ'' శ్రీ అల్లు రామలింగయ్య శత దినోత్సవం వేడుకలు జరిగాయి.ఈ వేడుకల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కీ'' శ్రీ అల్లు రామలింగయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం పేద ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ కొత్త పింఛన్లు



గాజువాక : అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్లు అందిస్తామని 64వ వార్డు వైసీపీ ఇంచార్జ్ ధర్మాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగా మంజూరు అయిన పింఛన్లు ను వార్డు పరిధి యాత పాలెం గ్రామంలో ధర్మాల శ్రీనివాసరావు చేతులు మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హు లందరికీ పింఛన్లు తప్పనిసరిగా అందుతుందని, ఇంకా ఎవరైనా ఉంటే ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆరేళ్లుగా పింఛన్ కు పెట్టుకున్న చాలా మందికి రాలేదని, అంటువంటి వారికి కూడా జగన్ హాయమంలో పింఛన్లు అందించామని తెలిపారు. ఈ కార్య క్రమం లో పితాని అన్నవరం, ఈశ్వర రావు, సారిపిల్లి అప్పారావు, హరి, సూరి వైసీపీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# 5వ వార్డులో కొత్త పెన్షన్లు మంజూరు



మధురవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక, యువజన అభివృద్ధి శాఖ మంత్రి అవంతి ఆదేశాల మేరకు శుక్రవారం మహా విశాఖ జోన్2 పరిధి 5 వ వార్డు పరిధిలోగల 16 సచివాలయాలలో సుమారు 135 మందికి మంజూరైన నూతన లబ్దిదారులకు వైసీపీ సీనియర్ నాయకులు, జీవీఎంసీ 5వ వార్డు మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు మరియు పోతిన సురేష్ కుమార్ గారు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ హరువులైన ప్రతి పేదవాడికి పెన్షన్లు ఇతర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జె.యస్. రెడ్డి, రుషికేష్, ముచ్చు రామారావు, శ్రీను, వై. రమణ, వారణాసి శీను, స్వామి, కావ్య, సుజాత, గాయత్రి, సీత, సరస్వతి, సంతోష్ కుమార్, లక్ష్మీ, కొండమ్మ, ఆటో అప్పారావు మరియు 5వ వార్డులో గల సచివాలయంల సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రవిరెడ్డి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం :వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, పార్టీ కార్యాలయ ఇంచార్జ్ గుడిమెట్ల రవిరెడ్డి జన్మదిన వేడుకలు మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయ్ కుమార్, ఎస్.ఏ. రెహ్మాన్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు పక్కి దివాకర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్ లు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడు రవిరెడ్డి అని అభినందించారు. దశాబ్దకాలంగా పార్టీ కార్యాలయంలో వుంటూ అటు కేంద్ర కార్యాలయం ఆదేశాలను నేతలకు, పార్టీ శ్రేణులను సమన్వయ పరుస్తూ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని అభినందించారు. భవిష్యత్ లో రవిరెడ్డి ఉన్నత శిఖారాలకు ఎదగాలని అభిలషించారు.వైసీపీ సోషల్ మీడియా వింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ్, మత్స్యకార కొర్పొరేషన్ డైరెక్టర్ పేర్ల విజయ చందర్, వుడా మాజీ చైర్మన్ రవి,పార్టీ నాయకులు అల్లంపల్లి రాజబాబు, బయ్యవరపు రాధ, భవాని, గోడి నాని, సూర్య కొట్యాడ, బెవర జగదీష్, బోండా ఉమా,జ్ఞానకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 5న శ్రీసూర్యనారాయణ స్వామి హుండీ లెక్కింపు

## - ఆలయ ఈఓ వి.హరి సూర్యప్రకాశ్



శ్రీకాకుళం : అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి హుండీలను ఈ నెల 5న లెక్కించనున్నట్లు సహాయ కమీషనర్ మరియు ఆలయ కార్యనిర్వహణ అధికారి వి.హరిసూర్య ప్రకాశ్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన జారీచేశారు. దేవ స్థానం హుండీలును అక్టోబర్ 5న ఉదయం 9.00 గం.లకు లెక్కించబడుతుందని ఆయన చెప్పారు.40 మంది దేవాదాయ శాఖ సిబ్బందితో పాటు ఆలయ అనువంశిక ధర్మకర్త మరియు పాలకమండలి సభ్యులు, అర్చకులు, భక్తులు, గ్రామ పెద్దల సమక్షంలో హుండీలను తెరుచుటకు నిర్ణయించినట్లు ఆయన ఆలయ కార్యనిర్వహణాధికారి ఆ ప్రకటనలో వివరించారు.

# దుర్గమ్మ సన్నిధిలో పీఎం పాలెం సిఐ



మధురవాడ : చంద్రంపాలెం జాతర గట్టు పై వెలిసిన శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని P.M.పాలెం లా & ఆర్డర్ సి.ఐ ఎ. రవికుమార్ శుక్రవారం దర్శించుకొని పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సిఐ ను దుశ్శాలువతో సన్మానించి అమ్మవారి చిత్ర పటాన్ని అందించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, పిళ్లా వెంకటరమణ, పిళ్లా శ్రీనివాసరావు, యస్.యన్.మూర్తి, పాట్నూరి హరికృష్ణ, పోతిన రాంబాబు, పిళ్లా రాము పాత్రుడు, రామారావు, ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరిప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# టైలర్స్ కాలనీలో శరన్నవరాత్రి ఉత్సవాలకు సన్నాహాలు



మధురవాడ : శ్రీశ్రీశ్రీ విజయదుర్గాదేవి ఆలయ శరన్నవరాత్రి ఉడుపు రాట మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు శ్రీకాంత్ శర్మ శాస్త్రోక్తంగా టైలర్స్ కాలనీ,విజయదుర్గా దేవి ఆలయ ప్రాంగణంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మీ మాట్లాడుతూ మధురవాడ పరిసర ప్రాంతాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని గత 30 ఏళ్లుగా అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములను అత్యంత భక్తి శ్రద్ధలతో ఏంటో వైభోగంగా నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ నెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు..ఈ ఉత్సవాల్లో ప్రతీ రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు,సహస్ర కుంకుమార్చన , పంచామృత అభిషేకాలు,హెూమాలతో ఘనంగా విర్వహించనున్నామని తెలిపారు. అమ్మవారి కరుణా కాటాక్షాలతో రాష్ట్రాభివృద్ధి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని జగన్మాతను ప్రార్దించినట్టు పేర్కొన్నారు, ఈ ఉడుపు రాటా మహోత్సవంలో భక్తులు పాల్గొని తీర్థ,ప్రసాదాలు స్వీకరించారు.

# 92 శాతం పింఛన్లు పంపిణీ

శ్రీకాకుళం : జిల్లాలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం పెద్ద ఎత్తున జరిగింది. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు జిల్లాలో 3,77,282 మందికి వైయస్సార్ పింఛన్ కానుక మంజూరు కాగా 345515 మందికి పింఛన్లను పంపిణీ చేసి 91.69 శాతం పూర్తి చేశారు. నెల ప్రారంభం కాగానే వైయస్సార్ పింఛన్ కానుక ఇంటింటికి వెళ్లి వాలంటీర్లు అందజేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా అక్టోబర్ నెల ఒకటో తేదీన కూడా పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. ఇప్పటి వరకు ఉన్న సమాచారం మేరకు రాత్రి మరిన్ని పంపిణీ చేసే అవకాశం ఉందని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శాంతి శ్రీ తెలిపారు.

ఇంటింటికి వెళ్లి పెద్ద మొత్తంలో పింఛన్లు పంపిణీ చేయాడాన్ని ఆమె ప్రశంసించారు. పంపిణీ విధానం పలు చోట్ల పరిశీలించారు. స్వయంగా అందజేశారు. ఈ పింఛన్లలో వృద్ధాప్య పింఛను, వితంతు పింఛను, చేనేత కార్ల పింఛన్లు, కళాకారులు, కిడ్నీ వ్యాధులు తదితర వర్గాలకు చెందిన పింఛన్లు ఉన్నాయి అని ఆమె చెప్పారు

మొదటి పేజీ తరువాయి

### ఏపీలో రూ.1,750 కోట్లతో ప్లాంట్ ఏర్పాటుకు ముందుకొచ్చిన కైనెటిక్ గ్రీన్ ఎనర్జీ

స్కిల్ డెవలప్‌మెంట్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కైనెటిక్ కంపెనీ తెలిపింది. ఈ క్రమంలో కంపెనీ ప్రతినిధులు సీఎం జగన్‌కు ప్రణాళికలను వివరించారు. ఈ సమావేశంలో పురపాలక, పట్టణాభివృద్దిశాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి, పరిశ్రమల శాఖ డైరెక్టర్ జవ్వాది సుబ్రహ్మణ్యం, సీఎంవో అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ ఐసెట్, ఈసెట్ ఫలితాలు విడుదల

ఆంద్రా యూనివర్సిటీకి అభినందనలు తెలియజేశారు. త్వరలోనే ఇంజనీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కాగా త్వరలోనే లాసెట్ ఫలితాలు వెల్లడిస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని పీజీ ప్రవేశాలకి అన్ని యూనివర్సిటీలకి కూడా ఒకే ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు.

**ఏపీఈసెట్ ఫలితాలు**

ఇంజనీరింగ్ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ విధానంలో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించిన ఏపీఈసెట్-2021 (ఏపీ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. జేఎన్‌టీయూ(ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీఈసెట్ ఫలితాల వెల్లడి కార్యక్రమానికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి హాజరు అయ్యారు. ఏపీఈసెట్‌కు మొత్తం 32,318 మంది విద్యార్థులు హాజరు కాగా, మొత్తం 13 బ్రాంచులకు గాను పరీక్ష నిర్వహించారు. హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా 48 పరీక్ష కేంద్రాల్లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నిర్వహించారు.

## లబ్ధిదారులు ఇంటింటి సర్వే నిర్వహించాలి

చేరుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మొదటి డోసు వేసుకొనని వారికి కూడా వేయాలన్నారు. అదే విదంగా రెండవ డోసు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఉదయం 7గంటల నుండి అన్ని సచివాలయ పరిధి, సి.హెచ్.సి, పి.హెచ్.సి లలో వ్యాక్సినేషన్ నిర్వహించాలన్నారు. డిగ్రీ కళాశాలలు ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్ల తో మాట్లాడి 18 సంవత్సరాలు దాటిన విద్యార్థులకు వ్యాక్షినేషన్ వేసుకొనేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వైద్యాధికారులు, ఎం.పి.డి.ఓ.లు, తాసిల్దార్లు సమన్వయంతో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా శనివారం జగనన్న స్వచ్ఛసంకల్పం - క్లీన్ ఇండియా - క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడ నుండి లాంఛనంగా ప్రారంబిస్తున్నారని తెలిపారు. 5వ తేది నాటికి సంబందిత ఇన్ ఫ్రాస్ట్రక్చర్ , శానిటేషన్ వాహనాలు వస్తాయని, జిల్లా, నియోజక వర్గ మండల, గ్రామ పంచాయితీ స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్లు వేణుగోపాల రెడ్డి, అరుణ్ బాబు, కల్పనాకుమారి, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు తదితరులు హాజరైనారు.

### నేరడి వద్ద బ్యారేజీ నిర్మాణం కోసం చర్యలు తీసుకోండి

అందిస్తామని అధికారులు తెలిపారు.

మహేంద్రతనయ ప్రాజెక్ట్ నిర్మాణంపై దృష్టి పెట్టాల్సిందిగా సీఎం జగన్ ఆదేశించారు. కొల్లేరు వద్ద గోదావరి, కృష్ణా డెల్టాల్లో రెగ్యులేటర్ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. తాండవ ప్రాజెక్ట్ విస్తరణ, కృష్ణా నదిపై బ్యారేజీల నిర్మాణంపై దృష్టి పెట్టాలని కోరారు. తాండవ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఇప్పటికే టెండర్లు పిలిచామని అధికారులు సీఎం జగన్‌కి తెలిపారు. తొలివిడత టెండర్ల ప్రిక్రియలో అధికంగా కోట్ చేసిన పనులపై మరోసారి రివర్స్ టెండరింగ్‌కు వెళ్లామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి జలవనరులశాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, నూతన సీఎస్ సమీర్ శర్మ, ఇరిగేషన్ సెక్రటరీ శ్యామలరావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# నూతన పింఛన్ల పంపిణీ



ములగాడ : జివిఎంసి 61వ వార్డు పరిధిలో ఇటీవల నూతనంగా మంజూరైన ప్రభుత్వ ఫింఛన్లను దివంగత కార్పొరేటర్ దాడి సూర్యకుమారి కుమార్తె కొణతాల సుధ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొణతల సుధ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఆశాజ్యోతిగా పేదవారింటి పెద్ద కొడుకుగా జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ కారణంగా లబ్ధిదారులు సులభంగా దరఖాస్తు చేసుకున్న తక్కువ వ్యవవధిలోనే ఫింఛన్లు పొందే అవకాశం లబ్దిదారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత 7వార్డుల వైకాపా ఇంచార్జ్ దాడి సత్యనారాయణ, వైకాపా నాయకులు చట్టి నూకరాజు. భూసా అప్పలరెడ్డి (ఇసుక రెడ్డి) స్థానిక వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం జెడ్పీ చైర్మన్ పిరియ విజయ సాయిరాజ్ కి ఘన సన్మానం



గాజువాక : 87వ వార్డ్ పరిధిలో ఉన్న కణితి కళింగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనం గా శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎన్నికయిన పిరియ విజయ సాయిరాజ్ దంపతులను ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలియజేసారు. ఆమె ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర ఇంచార్జ్ విజయసాయి రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి,నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వానికి, పార్టీ కి మంచి పేరు తెస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ అసోసియేషన్ డైరెక్టర్ బెందాళం పద్మ, కణితి కాలనీ కళింగ సంక్షేమ సంఘం సభ్యులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, ప్రగడ శ్రీను వాసు, దుగ్గపు దానప్పలు, ముద్దపు జయ రాజు , మార్పు శేషు,ప్రగడ శంకరావు, బోడ్డ అప్పల సత్యం,బుల్లెట్ రమణ, పూడి శ్రీను, మార్పు గోవిందా, కొన్న వెంకట నారాయణ, ప్రగడ గోవిందరాజులు తదితరులు పలుగున్నారు.

# ప్రతీ పేదవాడి ఇంటి పెద్దకొడుకుగా సీఎం జగన్మోహన్ రెడ్డి

## నూతన పింఛన్లు పంపిణీలో ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనువాస్





పరవాడ : ప్రతీ నిరుపేద కుటుంబానికి పెద్దకొడుకుగా సిఎం జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారుఅని పరవాడ మండలపరిషత్ అద్యక్షురాలు పైలవెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ అన్నారు. శుక్రవారం అమె పరవాడ మేజర్ పంచాయతీ గ్రామ సచివాలయ పరిధిలో వై.ఎస్.ఆర్ ఫించను కానుక లో భాగంగా నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి అమె ముఖ్యఅతిథిగా పాల్గోనీ అమె చేతులుమీదగా లబ్దిదారులుకు నూతన పించన్లును అందజేసారు. ఈ సందర్భంగా పరవాడ ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ మాట్లడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అశాజ్యోతిగా ,ప్రతి పేదవారి ఇంటి పెద్ద కొడుకుగా సిఎం జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు అన్నారు.సర్కార్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలుకు చేరువేసుందుకు సిఎం జగన్మోహన్ రెడ్డి మానసపుత్రిక వాలెంటరీ వ్యవస్ద ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. నూతన పించన్లును సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న తక్కువ వ్యవదిలోనే లబ్దిదారులు నూతనపించన్లు పొందే అవకాశం ఒక అంద్రప్రదేశ్ లోనే దక్కితుంది అన్నారు.కుల,మత,వర్గ,లింగ విచిక్షీత లేకుండా రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రాజకీయాలుకు అతీతింగా ప్రతి యొక్క లబ్దిదారుడుకు అందజేయడమే సిఎం జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశ్యమనీ అన్నారు,

ఈ కార్యక్రమంలో పరవాడ గ్రామ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు , పరవాడ గ్రామ ఉపసర్పంచ్ బండారు రామారావు , 3 వార్డు సభ్యులు పైలా హరీష్ , 9 సభ్యులు గండి ఈశ్వరరావు, 14 వార్డు సభ్యులు సీరపరపు రాజేష్ , పంచాయితీ కార్యదర్శి అచ్యుత రావు, పైలా పైడినాయుడు , సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు మరియు వైస్సార్సీపీ నాయకులు,ఫించను లబ్దిదారులు తథితర్లు పాల్గొన్నారు..

# ఎంపిటిసి లక్ష్మీ నాగేశ్వరరావు చేతుల మీదుగా కొత్త పింఛన్లు పంపిణీ



అంబేరుపురంలో కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ శరగడం లక్ష్మీ నాగేశ్వరరావు

చోడవరం : మండలంలోని అంబేరుపురం ఎంపీటీసీగా విజయం సాధించిన శరగడం లక్ష్మీ నాగేశ్వరరావు చేతుల మీదగా 18 మంది లబ్ధి దారులకు కొత్త పింఛన్లను శుక్రవారం పంపిణీ చేశారు. పదవీ స్వీకారం అనంతరం బాధ్యతలు చేపట్టిన ఎంపీటీసీ లక్ష్మి తొలిసారిగా పంచాయతీ కార్యాలయంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సూచనల మేరకు పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాడి ముత్యాల నాయుడు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ను సందర్శించిన డిఆర్‌డిఎ, పిడి విశ్వేశ్వరరావు



భీమునిపట్నం : డిఆర్‌డిఎ, పిడి విశ్వేశ్వర్ రావు శనివారం వేములవలస సచివాలయం ను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది టైమ్ పాటిస్తున్నారా లేదా, లబ్దిదారులకు సక్రమంగా పింఛన్లు అందు తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారులకు ఏమైనా సందేహాలు ఉంటే వారికి నివృత్తి చేసి, ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని కోరారు. అలాగే ఏటువంటి పింఛన్ కావాలన్న వారి సంవత్సర ఆదాయం లక్ష ఇరవై వేల రూపాయలు లోపు వుండాలని ప్రభుత్వ నిబంధనలు కూడా తెలియ జేశారు. తదుపరి నూతనంగా మంజూరు అయిన 17 మంది పెన్షన్ దారులకు ఎం పీ టి సి కోరాడ సూర్యకుమారి చేతులు మీదుగా పంపిణీ చేసార. ఈ కార్య క్రమంలో సర్పంచ్ లంక కొండమ్మ, మాజీ సర్పంచ్, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరాడ అప్పలస్వామి నాయుడు, కోరాడ అచ్యుత సాధు రాంబాబు, వార్డ్ మెంబర్ కోరాడ సూర్యకుమారి, సెక్రెటరీ శ్రీరామ మూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ శివ, వాలంటీర్స్ , తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి ఆలయంలో

# అన్నదాన కార్యక్రమం

భీమునిపట్నం : భీమిలి -తగరపువలస రోడ్ నందు ఉన్న ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతీ శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి జరుగుతున్న అన్నదానం కార్య కమం కరోనా కారణంగా గత కొద్ది కాలంగా నిలిపివేయడ మైనది. మరలా ఈ రోజు మధ్యాహ్నం 12 గం. నుండి అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించబడునని, ఆలయ ట్రస్టీ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి విలేఖర్లకు తెలిపారు. భక్తులందరూ కోవిడ్ 19, నియమాలు పాటిస్తూ, మాస్క్ ధరించి అన్న దాన కార్యక్రమాన్ని హాజరు కావాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాస రావు, మరియు తాతాజి, ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు పాల్గొన్నారు.

# అఖిలభారత బీసీ సమాఖ్య

# విశాఖ జిల్లా కన్వీనర్ గా మజ్జి శ్యామల



గాజువాక : అఖిలభారత బిసి సమాఖ్య విశాఖ జిల్లా కన్వీనర్ గా మజ్జి శ్యామల నియామకం జరిగింది. ఈ మేరకు అఖిల భారత బీసీ సమైక్య జాతీయ అధ్యక్షుడు సత్య వాడ శ్రీనివాస్ ఒక ప్రకటన ద్వారా శుక్రవారం తెలిపారు. అఖిలభారత బీసీ సమైక్య పోరాట వేదిక కార్య క్రమంలో భాగంగా ఈ నియామకం చేయడం జరిగిందని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం ప్రాంతానికి చెందిన మజ్జి శ్యామల నియామకం పట్ల పలువురు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మజ్జి శ్యామల మాట్లాడుతూ ఈ నియామకం పట్ల మరింత బాధ్యత పెరిగిందని పదవికి న్యాయం చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# పూర్వ విద్యార్థులు చిప్పాడ ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలకు బీరువా వితరణ

భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాల లో ఇటీవల కొందరు దుండగులు ఐరన్ సేఫ్ ఇనుప బీరువా ను విరగ్గొట్టి పాడుచేశారు.ఈ విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు స్పందించి తాము చదువుకున్న పాఠశాల కోసం ఒక 6 అడుగుల బీరువాను జ్ఞాపిక గా ఇచ్చారు. ఈ పాఠశాల లో విద్యను అభ్యసించి ఆర్మీ,రైల్వే తో పాటు పలు వ్యాపారాలలో ఉద్యోగాలలో స్థిరపడిన 1992 -93బాచ్ కు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమం తలపెట్టారు. అలాగే తమ పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడం చూసి చలించిపోయారు. జిల్లాపరిషత్ పాఠశాల కు కేటాయించిన స్థలం లో త్వరగా హైస్కూల్ నిర్మాణం తలపెట్టి చదువుకునే పేద పిల్లలకు వసతులు సమకూర్చాలని గ్రామ పెద్దలు ను వేడుకున్నారు.

# దోమలు బాబోయ్ దోమలు

**- పగలు, రాత్రి తేడా లేకుండా కుడుతున్న దోమలు - ఇటీవల డెంగ్యూ బారిన గ్రామ ప్రథమ పౌరుడు**



అచ్యుతాపురం : చిన్నదోమ ... గ్రామాలలో ప్రజలకు ముచ్చె మటలు పట్టిస్తూ ఆసుపత్రుల పాలు చేస్తోంది. దోమకాటుతో మంచాన పట్టే వారి సంఖ్య పెరుగుతుంది. గ్రామాలలో పారిశుధ్యం లోపించడం, సంబందిత అధికారులు దోమలు నివారణకు ఫాగింగ్ చేపట్టకపోవడం వలన బస్తీమే సవాల్ అన్నట్లు దోమలు కాటేస్తున్నాయి. కురుస్తున్న వర్షాలు కారణంగా దోమలు వృద్ధి చెంది విష జ్వరాలు మరింత ప్రబలే ప్రమాదముందని ప్రజలు వాపో తున్నారు. అధికారులు దోమలు నివారణకు నిధులు పూర్తి స్థాయిలో విని యోగించటం లేదని ఆరోప ణలు వినిపిస్తు న్నాయి. గ్రామాలలో దోమలు నివారణకు ఫాగింగ్ కార్య క్రమాలు ఏ మాత్రం కనిపించటం లేదు. దోమలు బెడద అధికమై డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతకమైన వ్యాధులు వచ్చే ప్రమాద ముందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఇటీవల మండ లంలో ఒక పంచాయితీ గ్రామ ప్రథమ పౌరుడు డెంగ్యూ బారిన పడ్డారని సమాచారం. ఇప్పటికైన అధికారులు స్పందించి దోమలు నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మధ్యాహ్నం భోజనం పథకంలో నాణ్యత లేకపోతే ఉపేక్షించేది లేదు

## పరవాడ ఎమ్ ఇఒ సునీత వెల్లడి



పరవాడ : పరవాడ మండలం వాడచీపురుపల్లి శివారు తిక్క వానిపాలెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారిని ఎం సునీత మధ్యాహ్న భోజన పథకం అమలు పరిశీలించారు. మధ్యాహ్నం బోజనం పథ కంలో నాణ్యత లేక పోయిన మెనో ప్రకారం అమలు చేయకపోయిన ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదుఅన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు అందరితో కలిసి మెనూ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి రోజు విద్యార్థులకు ఆన్లైన్ అటెండెన్స్ ఐ ఎం ఎం ఎస్ యాప్ మరియు టి ఎం.ఎఫ్ యాప్ గురించి చర్చించారు. అలాగే ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని సూచించారు.


# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం

### పరవాడ సెక్షన్ ఎఇ శేషసాయి వెల్లడి



పరవాడ : నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది అని పరవాడ సెక్షన్ ఎఇ శేషసాయి తెలిపారు. శుక్రవారం అయన విజయభాను ప్రతినిథితో మాట్లాడుతూ 33కెవిఎ నూతనంగా విధ్యుత్ పోల్స్ వేయుడం వలన నేడు విద్యుత్ సరపరా ఉదయం 9.00గంట నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వాడచీపురు పల్లి, నాయుడుపాలెం, ముత్యాలమ్మ పాలెం, తిక్కవానిపాలెం, దోసురుతథితర గ్రామాల్లో విధ్యుత్ సరపరా నిలిపివేస్తామనీ అనకాపల్లి ఎఇడి2పరవాడ సెక్షన్ ఎఇ శేషసాయి తెలిపారు.కావున వినియోగదారులు అందరూ గమనిం చాలానీ ఈ సందర్భంగా అయన కోరారు.

# ప్లాస్టిక్ బియ్యం ప్రత్యక్షం...



గొలుగొండ : గొలుగొండ ఎంపిపి పాఠశాలలో విద్యార్థులకు ప్లాస్టిక్ బియ్యం వండి పెడు తున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా మధ్యాహ్నం విద్యార్థులకు తయారు చేసే ఆహారంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని ఆ నోటా ఈ నోట తెలియడంతో విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాలకు తరలివచ్చారు. అలాగే పేరెంట్స్ కమిటీ చైర్మన్ కూడా పాఠశాలకు వచ్చారు. దీంతో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ బియ్యంపై స్పష్టత ఇచ్చారు. విద్యార్థులకు పౌష్టక పోషకాహార మైన బియ్యంలో కొంతవరకు ప్రోటీన్ బియ్యం కలపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వరరావు, సివిల్ సప్లై డిటి, గ్రామ సర్పంచ్ కసిపల్లి అప్పారావు, ఎంపిటిసి, ఉప సర్పంచ్ రమేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏజన్సీ ప్రమాద బాధిత బాలుణ్ణి పరామర్శించిన సీఆర్పీఎఫ్ ప్రతినిధులు

విశాఖపట్నం : విశాఖ ఏజెన్సీలో చింతపల్లి ప్రభుత్వ ఆశ్రమం ఉన్నత పాఠశాల లో నాల్గవ తరగతి చదువుతున్న తొమ్మిదేళ్ళ పాంగి పర్మెట్ రాం గురువారం స్కూల్ రెండో అంతస్తు మేడ మీద నుండి జారి పడిన దుర్ఘటనలో తీవ్ర గాయాలుతో అపస్మారక స్థితికి చేరుకున్నారు. అక్కడి వైద్యులు సూచనలు మేరకు హుటాహుటిన బాలుణ్ణి మెరుగైన వైద్య చికిత్స కోసం నగరంలోని కేజీహెచ్ లో చేర్చారు. ట్రామా ఐసియులో చికిత్స పొందుతున్న ఈ బాలుణ్ణి చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం,ఫోరం రూరల్ జిల్లా కన్వీనర్ బాకా లవకుశలు శుక్రవారం పరామర్శించారు, వైద్య సిబ్బందితో,బాలుని తల్లి దండ్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రుని తల్లిదండ్రులకు తాము భరోసాగా ఉంటామని అన్నారు. అనంతరం ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం,రూరల్ జిల్లా కన్వీనర్ బాకా లవకుశ లు మాట్లాడుతూ విశాఖ రూరల్ జిల్లా 11 మండలాల్లోని అధిక శాతం ప్రభుత్వ పాఠశాలల్లోని పై అంతస్తుల్లో భద్రతా గోడలు నిర్మాణం పిల్లలకు అందనంత ఎత్తున ఇనుప చట్రాలు ఏర్పాటు చేసి ఉంటే ఇటువంటి దురదృష్ట ప్రాణాంతక పరిస్థితులు తలెత్తకుండా ఉండేవని అన్నారు,ఇప్పటికే ఇదే విషయాన్ని పాడేరు ఐటిడిఎ అధికారులు,జిల్లా విద్యాశాఖాధికారులు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు,మరింతమంది విద్యార్థుల ప్రాణాలు గాలిలొ కలిసిపోక మునుపే చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

# విలేఖరికి నేను సైతం సాయం



కొయ్యూరు : కొయ్యూరు మండల పత్రికా విలేఖరికి నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ ఆర్థిక సహాయం అందించారు. కొయ్యూరు మండల పత్రికా విలేఖరి వర సూర్యకి వారం రోజుల క్రితం చింతాలమ్మ ఘాటిలో బైక్ స్కిడ్ అయి గాయాల పాలయ్యారు. ఈ విషయం సన్నిహితుల ద్వారా తెలుసుకున్న అరకు ఎంపీ భర్త, నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ సూర్య ఇంటికి వెళ్ళి పరామర్శించి 5000రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. త్వరలోనే కోలు కుంటావని ధైర్యం చెప్పారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాలాజీకి పెన్షన్ అందజేత



భీమునిపట్నం : జీవీఎంసీ. భీమిలి జోన్ 1వ వార్డ్ విల్సన్ పేటలో కొన్ని సంవత్సరాలు వెన్నునొప్పి తో బాధపడుతున్న ఆనంతరపు.బాలాజీ కు వైసిపీ జీవీఎంసీ 1వ వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని. పద్మావతి రామునాయుడు చొరవతో పెన్షన్ రావడం జరిగింది.మంచం మీద చికిత్స పొందుతున్న బాలాజీకు జీవీఎంసీ 1వ వార్డ్ అక్కరమాని .పద్మావతి రామునాయుడు చేతులు మీద ఐదు వేల రూపాయలు పెన్షన్ అందజేశారు.బాధితడు కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి అవంతి. శ్రీనివాసరావు కి, జీవీఎంసీ 1వ వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని.పద్మావతి రామునాయుడు కి ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉప్పాడ.నాగేశ్వరరావు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందిరి. విజయకుమార్,వార్డ్ అధ్యక్షుడు సిమిలి.ప్రసన్న,రెయ్యి.రామకృష్ణ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### వ్యవసాయాన్ని సుస్థిరపరచాలి

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అనుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న విశాఖ నగర మేయర్



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. శుక్రవారం ఆమె తాడేపల్లిలో కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు యాదవకుల ఆత్మీయ సమావేశమునకు విజయవాడ వైఎస్ఆర్సిపి నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఇతర యాదవ కార్పొరేటర్ల తో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా వారు కనకదుర్గమ్మ అమ్మవారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, పూజారులు మేయర్ దంపతులను ఇతర కార్పొరేటర్ లను ఆలయ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించి పూజలు చేసి పసుపు కుంకం అందించారు.



*రామినేనిఫౌండేషన్- 2021సంవత్సరాకి సంబంధించి విశేష పురస్కార గ్రహీత ప్రముఖ హాస్యనటులు బ్రహ్మానందం ను హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రామినేని ఫౌండేషన్ కన్వీనర్ ,మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ పాతూరి నాగభూషణం, రామినేని ఫౌండేషన్ చైర్మన్ రామినేని ధర్మ ప్రచారక్.*

## ప్రకాశ్ రాజ్ కు ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సంఘీబావం



విశాఖపట్నం/హైదరాబాద్ : ఈ నెల 10వ తేదీన మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మ) ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (ఏపీ మా) ప్రతినిధులు విలక్షణ నటుడు ప్రకాశ్ రాజు ను హైదరాబాద్‌లో శుక్రవారం ఆయన కార్యాలయంలో కలిసి తన ప్యానల్ సంపూర్ణ మెజారిటీతో గెలవాలని ఆకాంక్షిస్తున్నట్లుగా తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ లో జరిగే చిత్ర నిర్మాణాలలో స్థానిక కళాకారులకు అవకాశాలు కల్పించాలని, అందుకు ప్రకాష్ రాజు తరపున నుంచి పూర్తి సహకారం కావాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా ప్రకాష్ రాజు మాట్లాడుతూ నేను విశ్వ నటుడిగా ఉన్నానన్నారు. కనుక ఏ రాష్ట్రానికో, భాషకో పరిమితం చేయవద్దని చెప్పారు. మా ఎన్నికలకు గాను సినిమా పరిశ్రమకు సంబంధించిన ప్రతి కార్మికుడి జీవితం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉండే విధంగా భవిష్యత్తు కోసం ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అన్ని రాష్ట్రాల్లోని కళాకారుల పరిస్థితి ఈ విధంగానే ఉంది కావున మీ ప్రాంతంలో మీరు మీ సంఘాన్ని పటిష్టం చేసుకోండని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో నా తరుపున పూర్తి సహాయ సహకారాలు అందజేయలగలనని హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం విశాఖపట్నం వచ్చి, కళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో కూడా మాట్లాడుతానని పేర్కొన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కళాకారుల స్థానం మారదని, మనం కళాకారులం కళాకారులుగానే జీవిద్దామని అన్నారు. మనకు తెలిసింది నటన ఒక్కటే మన సంక్షేమం కోసం మనం కలిసి పనిచేద్దామని తెలిపారు. అనంతరం ఏపీ మా అధ్యక్షులు ఎం. కృష్ణకిషోర్, కార్యదర్శి వై. అప్పారావు, వ్యవస్థాపక అధ్యక్షులు ఏ. ఎం. ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శిలు సిహెచ్. రమేష్ యాదవ్, పూతి వెంకట్ రెడ్డి, జీ ఎస్ కళ్యాణ్ ప్రకాష్ రాజు ను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.



*శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ చేతులు మీదగా ముద్దపు జయరామరాజు తయారు చేసిన కళింగ గ్రామస్తులు నివసిస్తున్న గ్రామాలు , మండలం వారీగా మరియు ఇంటి పేర్లు వాటి యొక్క గోత్ర నామములు పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో పలువురు కళింగ కుల పెద్దలు పాల్గొన్నారు.*

## పంచాంగం

మాసం : బాద్రపద; తిథి : ఏకాదశి రా.7.47; ఆశ్రేష రా.1.44; వ.మ.2.00 ల 3.40.

**శనివారం 02-10-2021**

**మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** : పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలో చనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించి నంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవ కాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపుల ు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరి స్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** : తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. **మీనం** : ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

## భక్తుల పాలిట పెన్నిధి కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి

### సంకీర్తన

శ్రీఆంజనేయస్వామి భక్తులపాలిట పెన్నిధి. నిత్యం రామ ధ్యానంలో వుండే ఆయనను స్మరిస్తే అన్ని రకాల భూత, ప్రేత, పిశాచ భయాలను పోగొడతాడు. ధ్యానముద్రలో స్వయంభువుగా వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి అవతరించిన క్షేత్రమే హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ ఆలయం. వందల ఏళ్ల నుంచి భక్తులను దీవిస్తూ ధ్యానముద్రలో వున్న అంజనాసుతుని దర్శనాన్ని చేసుకుంటే అన్ని రకాలుగా మంచి ఫలితాలు లభిస్తాయి.

ముఖ్యంగా సంతానం లేనివారు స్వామిని దర్శించి నిండుమనస్సుతో ప్రార్థిస్తే సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతారు.

రెండో ప్రతాపరుద్రునికి దర్శనం..

క్రీ.శ. 1148లో కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించే రెండో ప్రతాపరుద్రుడు వేటాడుతూ అలసి ఇక్కడ ఒక రాయిపై విశ్రమిస్తాడు. కాసేపటికి అతనికి పులి గాండ్రింపు శబ్దాలు వినిపించడంతో అప్రమత్తుడై విల్లంబులు ధరించి అక్కడకు వెళుతాడు.

అక్కడ ఏమి కనిపించకపోవడంతో తిరిగి రాయి వద్దకు వస్తాడు. మళ్లీ పులి గాండ్రింపు వినరావడంతో తిరిగి గాలిస్తాడు. అప్పుడు కూడా ఎలాంటి జంతువు కనిపించలేదు. అదే సమయంలో రామశబ్దం రావడంతో చేతులు జోడించి ఆ అదృశ్యమూర్తిని ప్రార్థిస్తాడు. ధ్యానం చేస్తే దర్శనమిస్తానని ఆ మూర్తి స్వరం వినిపిస్తుంది. దీంతో రాజు అక్కడ ఏకాగ్రతతో ధ్యానం చేస్తాడు. కొద్దిసేపటికి ఇక లే నాయనా అంటూ స్వరం వినిపించడంతో రాజు కళ్లు తెరిచి ఆ శబ్దం వచ్చిన చోట వెతకగా ధ్యానాంజ నేయస్వామి విగ్రహం లభ్యమైంది.

పరమానందభరితుడైన రాజు ఆ విగ్రహానికి పూజలు చేసి కోటకు తిరిగి వెళ్లిపోతాడు. ఆ రాత్రి కలలో స్వామివారు అతనికి ప్రత్యక్షమై తనకు ఆలయం నిర్మించమని ఆదేశిస్తారు. స్వామి అనుజ్ఞ ప్రకారం ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. స్వామివారిని అనంతరం కాకతీయ రాజులందరూ ఇష్టదైవంగా పూజించడంతో క్షేత్ర మహిమ అన్ని ప్రాంతాలకు వ్యాపించడంతో భక్తులు వేల సంఖ్యలో స్వామి దర్శనానికి వచ్చేవారు.

స్వామివారే హెచ్చరించారు..

17వ శతాబ్దంలో గోల్కొండ సామ్రాజ్యాన్ని మొగల్ పాలకుడు ఔరంగజేబ్ స్వాధీనం చేసుకున్నాడు. అతని సైన్యంలోని కొందరు ధ్యానాంజనేయస్వామి ఆలయం వద్దకు చేరుకొని ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు యత్నించారు. అయితే స్వామి దివ్యశక్తితో వారు విజయం సాధించలేకపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఔరంగజేబ్ స్వయంగా దాడికి దిగాడు. ఈ క్రమంలో ఆలయం వద్దకు చేరుకోగా ఆలయం నుంచి పెద్ద స్వరంతో 'మందిర్ తోడ్‌నా హైతో పహలె తుమ్ కరో మన్‌ఘట్'(ఆలయాన్ని ధ్వంసం చేయాలనుకుంటే మనస్సును గట్టిగా చేసుకో) అని పలికింది. దీంతో ఔరంగజేబ్ తనకు కనపడమని కోరగా తాటిచెట్టు కంటే ఎత్తైన రూపం కనిపించడంతో అతను భీతిల్లి వెనుదిరిగాడు. కరో మన్‌ఘట్ అన్న పేరే కర్మన్‌ఘాట్‌గా మారింది.

నిత్యపూజలు

స్వామివారి ఆలయంలో నిత్యపూజలు జరుగుతుంటాయి. రోజూ వందలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. ఈ ఆలయ ప్రాంగణంలో పలు ఉపాలయాలను నిర్మించారు.

ప్రశాంతమైన వాతా వరణంలో వుండే ఆలయంలో స్వామివారి మూలవిరాట్ విగ్రహాన్ని దర్శించుకుంటే



మనసుకు ప్రశాంతత చేకూరు తుంది. కొత్తగా కొనుగోలు చేసిన మోటార్ వాహనాలకు ఇక్కడ పూజ చేయిం చడం సంప్రదాయం. నిత్యం అనేక వాహనాలకు శకట పూజ జరుగుతుంది.

ఇలా చేరుకోవచ్చు

హైదరాబాద్ నగరంలోని ఇన్నర్ రింగ్‌రోడ్డు సమీపంలో ఆలయం వుంది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్‌ల నుంచి చేరుకోవచ్చు.

మీర్‌పేట్, జిల్లెల్లగూడ, నాదర్‌గుల్, ఆర్.ఎన్.రెడ్డినగర్...తదితర శివారు ప్రాంతాలకు వెళ్లే సిటీ సర్వీసులు కర్మన్‌ఘాట్ మీదుగానే వెళుతాయి.

## జివియంసిలో కార్మిక యూనియన్ నాయకులు

# ఉద్యోగాల పేరుతో దోచుకుంటున్నారు

### జివియంసి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ వి.వి.వామనరావు



విశాఖపట్నం : జీవీఎంసీ లో కార్మిక యూనియన్ నాయకులు ఉద్యోగాలపేరుతో దోచుకుంటున్నారని జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూని యన్ జనరల్ సెక్రటరీ వీ.వీ.వామన రావు ఆరోపించారు. విశాఖ పౌర గ్రంధా లయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ పారిశుధ్యవాహన సిబ్బంది నియామకాలలో అవినీతి జరిగిందని ధ్వజ మెత్తారు. ఒక్కో ఉద్యోగానికి ఒక్కో రేటుపెట్టి దోచుకుంటు న్నారని విమర్శించారు. జీవీఎంసీ లో వార్డుకి నాలుగుచోప్పున కొత్తగా పారిశుధ్యవాహనాలు మంజూరయ్యాయని యూనియన్ ముసుగులో వైసీపీ పార్టీని అడ్డం పెట్టుకుని పదివేల ఉద్యోగానికి లక్షన్నర నుంచి రెండులక్షల రూపాయలు వసూలుచేస్తున్నారని దుయ్యబట్టారు.వైసీపీ ప్రభుత్వంలో ఎంతో పలుకుబడి ఉందని త్వరలోనే ఉద్యోగాలను పర్మినెంట్ చేయిస్తామని మభ్య పెడుతున్నారని తెలిపారు.ఈ దోపిడీకి కొంతమంది అధికారులు కూడా వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యుడు శ్రీను మాట్లాడిన ఆడియోను వినిపించారు.ఇప్పటికే ఎంతోమంది వీరి మాయలో పడి డబ్బులు చెల్లించారని అధికారులు కళ్లుతెరిచి ఈ అక్రమాలకు కళ్లెం వెయ్యాలని వామనరావు డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్,వైస్సార్ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ పద్మనాభరాజు,జనరల్ సెక్రటరీ వెంకటనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగరావు ఇతర సభ్యులు ఎర్రయ్య, ఆనంద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసెట్ 2021 ఆదిత్య విద్యార్థుల ప్రతిభ





విశాఖసిటీ : ఎం.బి.ఎ మరియు ఎమ్.సి.ఏ కోర్సులలో ప్రవేశాలకు సంబంధించి నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐసెట్ 2021 ఫలితాలనుశుక్రవారంవిడుదల చేశారు. ఈ పలితాలలో ఆదిత్య డిగ్రీ కళాశాల, గోపాలపట్నం విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు. వీరిలో ఆర్. మోహన్ కృష-17వ ర్యాంక్, ఇ. హర్ష వర్ధన్-203వ ర్యాంకు, కె. రాజు - 317వ ర్యాంకు, వై. కిరణ్ - 420వ ర్యాంకు, వి. వినీత్ కుమార్ - 452వ ర్యాంకులను సాధించారు మరియు 1000లోపు 12 ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా.ఎన్.శేషారెడ్డి ఉత్తమ ర్యాంకుల సాధించిన విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను అభినందించారు. ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డా.ఎన్. సుగుణారెడ్డి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో అత్యున్నత విద్యా ప్రమాణాలు ఉండటం వలననే విద్యార్థులు ఈ విధమైన ర్యాంకులు సాధించ గలిగారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ బి.యి.వి.ఎల్. నాయుడు, కళాశాల ప్రిన్సిపల్ కె. మురళీ మోహన్ రావు మరియు అధ్యాపకులు ర్యాంకర్లను అభినందించారు.




## లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో

# రక్తదాన శిబిరం

భీమునిపట్నం: తగరపువలస వాస్తవ్యులు మణికంఠ స్వీట్ & బ్యాకరీ అధినేత కీ.శే.ఆదిమూలం రామారావు మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు ఆదిమూలం నాగరాజు , సత్యన్నారాయణ లు సేవా దృకృథంతో లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన కార్యక్రమం లో తమ సంస్థ లో ఉద్యోగులు 50 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది.

అలాగే ఉద్యోగులు అందరు కలిసి మూడు అనాధాశ్రమంలో భోజనము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వుయ్ కేర్ యు ప్రతినిధి వెంపాడ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## చింతలవీధి మెయిన్ రోడ్డు బైకు, ఆటో యాక్సిడెంట్ లో గాయపడిన క్షతగాత్రులను

## దగ్గరుండి హాస్పిటల్ కి పంపించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు : పాడేరు మండలం చింతలవీది మెయిన్ రోడ్డు లో జరిగిన బైక్, ఆటో డికోవడం జరిగింది అదే సమయంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హుకుంపేట మండలంలో ఒక కార్యక్రమంలో పాల్గొడానికి వెళుతుండగా చింటలవీది లో రాజమండ్రికి చెందిన మేస్త్రిలు బైక్ మీద వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఎదురెదురుగా డికోవటం జరిగింది ఈ ప్రమాదం లో గాయపడినవారికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ దగ్గర ఉండి క్షత గాత్రులను ఆటో లో ఎక్కించి పాడేరు ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ కి పంపించడం జరిగింది మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వెంట బాకురు సర్పంచ్ బాకురు వెంకటరమణ రాజు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, కుమడ మాజీ సర్పంచ్ కూడా వెంకటరావు, టీడీపీ నాయకులు పలసి శశి భూషణ్ నాయుడు, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా, డెంగ్యూ నివారణ చర్యలు తీసుకోవాలి

### భారతీయ జనతా పార్టీ అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు డిమాండ్



కొయ్యూరు : మలేరియా, డెంగ్యూ జ్వరాల నివారణ కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి దోమల నివారణ కొరకు తగు జాగ్రత్తలు తీసుకోకుండా ఎన్ని ఎన్ని డ్రైడే లు నిర్వహించినట్లు ఫోటోలు ప్రకటన చేసిన ఉపయోగం లేదన్నారు. ప్రతి గ్రామాల్లో దోమల వృద్ధి చెందడంతో అనేక విష జ్వరాలతో ప్రజలు బాదపడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మండల శాఖ అధికారులు ప్రతి గ్రామం నుంచి ఒక వ్యక్తిని ఏర్పాటు చేసి వాటర్ ట్యాంకులు క్లీనింగ్ చేసి పరిశుభ్రమైన తాగునీరు అందించాలని భారతీయ కోరారు.

# నర్సీపట్నం ఎంపీపీ కి పరిపాలన పై అవగాహన ఉంది

- ఎంపీపీ ని ఘనంగా సత్కరించిన నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్
- ఎంపీపీ ని సన్మానించేందుకు హాజరైన మండలంలోని వివిధ శాఖల అధికారులు
- అందరి సహకారంతో సమస్యల పరిష్కరిస్తాం అన్న ఎంపీపీ యస్.రాజేశ్వరి



ఎంపీపీ కి శుభాకాంక్షలు తెలిపి సన్మానిస్తున్న ఎమ్మెల్యే గణేష్

విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : అందరి సహకారంతో మండలం లోని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, మంచినీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటానని ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన మండల పరిషత్ అధ్యక్షురాలు సుర్ల రాజేశ్వరి విలేకరులకు తెలిపారు. శుక్రవారం ఆమె లాంచనంగా పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ హాజరై ఆమెకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. అనంతరం వివిధ శాఖల నుండి ప్రభుత్వ ఉద్యోగులు ఆమెను సత్కరించ్చేందుకు క్యూ కట్టారు. అనేక పంచాయతీల నుండి ప్రజాప్రతినిధులు పార్టీ అభిమానులు కార్యకర్తలు ఆమెను సత్కరించేందుకు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీపీ కి తను చేసిన ప్రసంగాన్ని బట్టి పరిపాలన పై అవగాహన ఉందని నమ్ముతున్నాను అన్నారు. ఓడిపోయిన వారు సైతం బాధ పడాల్సిన అవసరం లేదని సదరు గ్రామాల్లో కూడా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే నిధులు, ఎంపీపీ నిధులు సమకూరుస్తామని సభలో హామీ ఇచ్చారు. కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ నడిపించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి యన్ జయమాధవి, పరిపాలన అధికారి రమణ బాబు, పంచాయతీ కార్యదర్శులు,ఈవో పిఆర్డీ సీ హెచ్ ప్రేమలీల ప్రత్యేకంగా సత్కరించారు. రోలుగుంట మండలం నుండి ఉపాధి హామీ పథకం ఉద్యోగులు కూడా హాజరు కావడం గమనార్హం. ఈ కార్యక్రమంలో యరకన్నపాలెం ఉప సర్పంచ్ మరియు ఎంపీపీ భర్త అయిన సుర్ల చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ తోపాటు, అమలాపురం సర్పంచ్ శ్రీనివాసరావు తో పాటు ఎంపీటీసీలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ

# ఇండియా వన్ ఏటీఎం ప్రారంభం



ఏటిఎంను ప్రారంభిస్తున్న శివప్రసాద్

కొయ్యూరు : అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి చొరవతో కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామంలో ఇండియా నంబర్ వన్ ఏటీఎం సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఏటీఎంను నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ విలేకరులతో ఫోన్లో మాట్లాడుతూ ఇంకా ఏజెన్సీ పరిసరాల ప్రాంతాల్లో ప్రజా అవసరాల దృష్ట్యా ఏటిఎం సేవలు అందుబాటులోకి రానున్నాయని ఎంపీ తెలిపారు.

ఇలాంటి ఏటీఎం సేవలు అవసరం ఉన్న ప్రాంతలు ఎక్కడ ఉన్నాయో గుర్తించి, ఆ ప్రాంతాల్లో కూడా త్వరలో ఏటీఎం సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఇండియా నంబర్ వన్ ఏటీఎం సంస్థ ప్రతినిధులతో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర, కొయ్యూరు గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మిధునను తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లోనూ మాస్కు ధరించాలి

### ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ రాజేశ్వరి పోస్టర్ ఆవిష్కరణ.





విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : బహిరంగ ప్రదేశాల్లో కూడా మాస్కులు ధరించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలను ప్రత్యేకంగా కోరారని నర్సీపట్నం ఎంపీపీ యస్ రాజేశ్వరి అన్నారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం నుండి సచివాలయాలద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు వచ్చిన పోస్టర్లను ఆమె ముందుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలకు గ్రామాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జయ మాధవి పంచాయతీ కార్యదర్శులు, మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, ఎరకన్నపాలెం గ్రామ ఉపసర్పంచ్ సుర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ ఆర్.మంజుల



భీమునిపట్నం: స్థానిక ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ ఆర్.మంజుల పదవీ బాధ్యత చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఆమె తెలియజేశారు.

# నేడు పి.బోనంగిలో గ్రామసభ

### విజయభాను ప్రతినిధితో సర్పంచ్ కల్పనా రాజశేఖర్



పరవాడ : నేడు పి.బోనంగిలో గ్రామసభ నిర్వహిస్తామనీ సర్పంచ్ బండారు కల్పనా రాజశేఖర్ తెలిపారు. శుక్రవారము అయన విజయభాను ప్రతినిథితో మాట్లడుతూ నేడు పి.బోనంగిలో గ్రామసభ నిర్వహిస్తా మనీ ఈ గ్రామసభలో త్రాగునీరు, పారిశుద్యం, వీధి లైట్లు, శ్మశానవాటిక ప్రతిష్టంభన ,గ్రామఅదాయం మరియు ఖర్చు,పెన్షన్లు,కొత్త కాలువలు,రోడ్లువాటి తీర్మానాలు,రైతు భరోసా,కరోనా,గూలాబీ తుపాన్ ,ప్రభుత్వ అస్తులు రక్షణ,కొత్తగా నియమించబడిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలుమరియు వారి జీతాలు తథితర అంశాలు పైన గ్రామసభలో చర్చిస్తామనీ సర్పంచ్ తెలిపారు.కావున గ్రామంలో గల నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు అందరూ ఈకార్యక్రమంలో విధిగా పాల్గోనాలానీ సర్పంచ్ బండారు కల్పనా రాజశేఖర్ కోరారు.

# సీఎం జగన్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**- టీడీపీ హయాంలో స్వలాభం కోసమే అధికారాన్ని దుర్వినియోగం చేశారు**

**- అర్హులకు కొత్త పెన్షన్లు పంపిణీ చేసిన నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు**




సీతమ్మధార : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలెం లో కుల మత జాతి పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు నేరుగా వారి ఖాతాల్లోకి చేరే విధంగా సంక్షేమ పాలన కొనసాగిస్తున్నారని నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు పేర్కొన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం 14,24,25 వార్డులకు సంబంధించి అర్హులైన వారికి కొత్త పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నక్కవానిపాలెం వివేకానంద కల్యాణమండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని అర్హులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను పట్టించుకోకుండా కేవలం స్వలాభం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తుంటే అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరితో మమేకమవ్వాలి ప్రజలు కష్టాలు తెలుసుకోవాలని ఉద్దేశంతో ఆరోజు ప్రజా సంకల్ప యాత్ర ద్వారా 14నెలలు పాటు ఈ రాష్ట్రంలో పాదయాత్ర చేసినప్పుడు ప్రతి అడుగులో కూడా మహిళలుతో రైతులతో, శ్రామికులతో, వికలాంగులుతో అందరితో మమేకమై వారి కష్టాలను విని నేను విన్నాను - నేను వున్నాను అని ధైర్యం చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పిన దానికంటే మిన్నగా చెప్పిన సమయం కంటే ముందుగా సంక్షేమ పథకాలు అమలు చేస్తు మంచి మన సున్న మా రాజుగా మనందరి మనసుల్లో నిలిచి పోయారని అన్నారు. ఆనాడు ప్రజా సంకల్ప యాత్రలో వై.యస్ జగన్మోహన్ రెడ్డి అవ్వాతాతల కష్టాలను గుర్తించి వారి పెన్షన్ దఫా దఫాలుగా పెచ్చుతూ 3వేలు ఇస్తానని అన్నారని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం పెన్షన్ పథకం మీద పెట్టారని అన్నారు. పెన్షన్లు తీసేస్తున్నారని ప్రతిపక్షాలు పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని పెన్షన్లు తీసే ఉద్దేశమే ఉంటే ఈనెల ఒక్క విశాఖ ఉత్తర నియోజకవర్గంలోనే కొత్తగా సుమారు 450 మందికి పెన్షన్ ఇచ్చారని అన్నారు.

కావున మీఅందరి దీవెనలు,మీఅందరి మద్దతు ఎప్పుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి పై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్ ,14,24,25 వార్డుల కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,యస్.పద్మా రెడ్డి,సారిపిల్లి గోవింద్, అసిస్టెంట్ కమిషనర్ రమేష్,ఏ ఈ రహీమ్,సీడిఓ పద్మావతి, బోగవల్లి గోవింద్, కేశవ్, ధర్మా, రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటరీ సిబ్బంది,ఆర్.పి తదితరులు పాల్గొన్నారు.



# అవంతిలో 28 కంపెనీలతో మెగా జాబ్ మేళా

- హాజరైన పదహారు వందల మంది నిరుద్యోగులు అనేకులకు ఉద్యోగాలు
- ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నాం
- జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారు - త్వరలో మెడికల్ కాలేజీలు నిర్మాణం ప్రారంభం




విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : దేశంలోనే ఎన్నడూ లేని విధంగా ఎప్పుడూ లేని విధంగా లక్ష్యం వందమందికి సచివాలయ ఉద్యోగాలు, రెండున్నర లక్షల మందికి వాలంటీర్ ఉద్యోగాలు వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి మొత్తం శెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలోని తామరం లో ఉన్న అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో 28 కంపెనీలతో



జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు చాలా చెబుతూఉంటాయి. వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. దేవుడు కూడా అన్ని కోరికలు ఒకేసారి తీర్చలేడని గుర్తించాలన్నారు. రాష్ట్రంలో నిర్లక్ష్యం చేయబడ్డ వర్గాలకు సముచిత న్యాయం చేసేందుకే 50 శాతం రిజర్వేషన్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు కల్పించారన్నారు. ఉత్తరాంధ్ర పై ప్రత్యేక శ్రద్ధ చూపి విశాఖను పరిపాలన రాజధానిగా త్వరలో ఏర్పాటు చేస్తారన్నారు. విశాఖ పట్నం భోగాపురం మధ్య ఆరు లైన్ల రహదారి త్వరలో నిర్మాణం అవుతుందన్నారు. వైద్యం కోసం మెడికల్ కాలేజీ ఏర్పాటుకు సుమారు రెండు వేల కోట్లు, బీచ్ కోసం మరో రెండు వేల కోట్లు, భోగాపురం ఎయిర్పోర్ట్ కు ఇంకొక రెండు వేల కోట్లు ముఖ్యమంత్రి కేటాయించడం ఈ జిల్లా వాసులు అదృష్టవ న్నారు. త్వరలో ఒరిస్సా నుంచి బాక్సైట్ ను దిగుమతి చేసుకు నైనా అన్ రాక్ కంపెనీ ప్రారం భిస్తే అనేక మంది నిరుద్యో గులకు ఉపాధి జరుగు తుందన్నారు. ఈ ప్రక్రియ కు నాలుగు వేల కోట్లు అవు తుందని తెలిపారు. యువత తమలో ఉన్న శక్తిని గ్రహించి లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ బీవీ సత్యవతి, ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, జిల్లా ఎస్పీ కృష్ణారావు,ఎన్టిపిసి మేనేజర్ సాత్విక్ తదితరులు నిరుద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. ఇటువంటి అవకాశం జిల్లాలోని మూడు పార్లమెంటు నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ యువత లో ఉన్న నైపుణ్యాన్ని మరింత మెరుగుపరిచి వారికి ఏ రంగాల్లో ప్రావీణ్యత ఉందో ఆ రంగంలో త్వరితగతిన ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జాబ్ మేళ లో ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలను అందరి చేత అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎంపీ బీవీ సత్యవతి దంపతులకు, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కు, సభపై ఆసీనులైన తామరం మాకవరపాలెం మండలంలోని నాయకులకు ఎంపీపీ జడ్పిటిసి లకు ఆయన ఘనంగా సత్కారం చేశారు.





# గజపతినగరం ఆలయాలలో ఆగని దొంగతనాలు

**- లక్ష్మీ గణపతి ఆలయంలో చోరీ - రెండు నెలల వ్యవధిలో ఐదు ఆలయాల్లో చోరీ**

**- ఆందోళనలో గ్రామస్తులు, భక్తులు**



గజపతినగరంలో చోరీ జరిగిన లక్ష్మీ గణపతి ఆలయం

చోడవరం : మండలంలోని గజపతి నగరం గ్రామంలో గల ఆలయాల్లో వరుస దొంగతనాలతో గ్రామస్తులు, భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం రాత్రి స్థానిక లక్ష్మీ గణపతి ఆలయంలో గల రెండు హుండీలను దొంగలు ఎత్తుకెళ్లి ఒక హుండీని శారదా నది ఒడ్డున పడవేయగా, మరో దాన్ని ఆలయ సమీపంలో పడేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు . చోరీకి గురైన నగదు సుమారు 5వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. గజపతినగరం జంక్షన్ లో కొలువైన గ్రామ ప్రజల ఆరాధ్య దైవం ముత్యాలమ్మ తల్లి ఆలయంలో గత రెండు రోజుల క్రితం రెండు హుండీ తాళాలను పగులగొట్టి సుమారు పదివేల రూపాయలను ఎత్తుకెళ్లారు. గత నెలలో ఇదే ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయంలోని ఒక హుండీ, స్థానిక అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో రెండు హుండీలు చోరీ చేసి సుమారు 15 వేల రూపాయలు నగదు చోరీ చేసినట్లు ఆయా ఆలయాల కమిటీ సభ్యులు తెలిపారు. రెండు నెలల వ్యవధిలోనే ముత్య మాంబ అమ్మ అమ్మవారి ఆల యంలో రెండుసార్లు చోరీ జరగడం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పాల కేంద్రం వద్ద గల శ్రీకృష్ణ మందిరం లోను గత మూడు నెలల క్రితం చోరీ జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఆలయాల్లో చోరీల నియంత్రణకు చేపట్టాల్సిన అంశాలపై దేవాల యాల కమిటీ సభ్యులతో పోలీసులు సమావేశాలు ఏర్పాటు చేసి, తగిన అవగాహన కల్పించాలని, అదే విధంగా పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ పెంచి దేవాలయాల్లో చోరీలు జరగకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



చోరీకి గురైన హుండీని పరిశీలిస్తున్న స్థానికులు

# సీనియర్ టిడిపి నేత అన్నంనాయుడు మృతి

- పలువురు రాజకీయ నాయకులు సంతాపం





దేవరాపల్లి : మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కలిగొట్ల మాజీ సర్పంచ్ దొగ్గ అన్నం నాయుడు మృతి చెందారు. ఆయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు.అన్నంనాయుడు పార్థివ దేహాన్ని చూసేందుకు, మండల నలుమూలల నుంచి టిడిపి కార్య కర్తలు, నాయకులు తరలి వెళ్లారు. బూడి ముత్యాల నాయుడు అన్నం నాయుడు పార్థివదేహం వద్ద పూల మాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

## 'గో సంరక్షణ ట్రస్ట్'ఆధ్వర్యంలో

# వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పర్వత



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానం "గోసంరక్షణ ట్రస్ట్" ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కొండ దిగువన ఉన్న గోశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పత్తిపాడు నియోజవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే పర్వత.పూర్ణ చంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ప్రారం భించారు.అనంతరం గోశాల నందు గోపూజ కార్యక్రమాన్ని ఆలయ ప్రదాన అర్చకులు కోట.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు నిర్వహించారు. అనంతరం గోవులకు గాలికొండ వ్యాధి నివారణకు వ్యాక్సిన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వ హణాధికారి వేంద్ర. త్రినాధరావు,శంఖవరం మండలం ఎంపీపీ పర్వత.గుర్రాజు (రాజుబాబు),గ్రామ సర్పంచ్ శెట్టి.బత్తుల కుమార్ రాజా, వైస్ ఎంపీపీ దారా.వెంకట రమణ,గ్రామ ఉపసర్పంచ్ బొబ్బిలి.వెంకన్న బాబు,ఎంపిటిసి దడాల.సతీష్,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.వీర్రాజు, శంఖవరం డాక్టర్ కె.ప్రసాద్. మండల ఏనిమల్ హస్పండరీ అధికారి డాక్టర్ టి.లావణ్య,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ మరియు వైసీపీ నాయకులు కొండపల్లి. అప్పారావు, రాజాల. చిట్టిబాబు,బండారు. ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలు జ్ఞాన వాహకాలు

**వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

పుస్తకాలు జ్ఞాన వాహకాలుగా నిలుస్తాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం హ్యూమన్ జెనిటిక్స్ విభాగ ఆచార్యులు వి.లక్ష్మి కల్పన రచించిన ' ఏ టెక్స్ట్‌బుక్ ఆఫ్ మెడికల్ జెనిటిక్స్ అండ్ క్యాన్సర్ జెనిటిక్స్', ఏ టెక్స్ట్‌బుక్ ఆఫ్ సైటో జెనిటిక్స్ అండ్ రిప్రోడక్టివ్ జెనిటిక్స్' పుస్తకాలను ఏయూ వీసీ ప్రసాద రెడ్డి శుక్రవారం ఉదయం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. పుస్తకాల ఇ సంచికలను సైతం అందుబాటులో ఉంచాలన్నారు. నేటి తరం విద్యార్థులు ఇ పుస్తకాలను అధికంగా వినియోగిస్తున్నారని, వీరికి ఇవి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. కర్యాక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ ప్రగతి ఆదర్శనీయం

**మైక్రోఫోకస్ గ్లోబల్ డెలివరీ డైరెక్టర్ సాయిరాం బొల్లప్రగడ**



ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రగతి ఆదర్శనంగా నిలుస్తోందని మైక్రోఫోకస్ సంస్థ ప్రొఫెషనల్ సర్వీసెస్ గ్లోబల్ డెలివరీ డైరెక్టర్ సాయిరాం బొల్లా ప్రగడ అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించి, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం సాధిస్తున్న ప్రగతిని వివరించారు. ఏయూలో ఏర్పాటు చేసిన నాస్కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేషన్ సెంటర్ వంటివి విద్యార్థులకు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. విద్యార్థులకు ఉపయుక్తంగా వర్తమాన సాంకేతికతలపై కార్యక్రమాలు, కోర్సులు అదింస్తూ, యువతను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా, ఆవిష్కర్తలుగా నిలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున సాయిరాం బొల్లా ప్రగడను వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య క్రిష్ణమంజరి పవార్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీవాని పాలెంలో తీరనున్న కరెంట్ కష్టాలు



మధురవాడ : గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్న లక్ష్మీవాని పాలెం గ్రామస్తులకు ఎట్టకేలకు ఊరట కలిగింది. మంత్రి అవంతి ఆదేశాల మేరకు స్థానిక 6 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ ప్రియాంక సూచనల మేరకు విద్యుత్ శాఖ జోన్ 3 డిఈ సింహాచలం నాయుడు పర్యవేక్షణలో పీఎం పాలెం సబ్ స్టేషన్ ఏఈ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సింగిల్ ఫేస్ లైన్ స్థానంలో త్రీఫేస్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశారు, ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలును పరిష్కరించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో లైన్ మెన్, సిబ్బంది స్థానిక నేతలు పోతిన ప్రసాద్, పోతిన ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య జీవనానికి తగినంత నీరు అవసరం

**-పాఠశాల విద్యార్థులకు స్టీలు వాటర్ బాటిల్స్ పంపిణీ**
**-డ్రింక్ బెల్ కార్యక్రమంలో భాగంగా అందజేసిన హెచ్‌పిసిఎల్**




విశాఖపట్నం : ఆరోగ్యవంతమైన జీవనానికి తగినంత నీరు అవసరమని హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీ

హెచ్‌పిసిఎల్ జిఎం(హెచ్ఆర్) కె.నగేష్ అన్నారు. డ్రింక్ బెల్ కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ పాఠశాలల విద్యార్థులకు స్టీలు వాటర్ బాటిల్స్‌ను ఆయన అందజేశారు. శుక్రవారం మల్కాపురందరి ప్రకాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు మంచినీటి సీసాలను అందించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ నిత్యం శరీరానికి తగినంత మంచినీరు అందించాలని, క్రమం తప్పకుండా నీటిని తాగాలని సూచించారు. మనం త్రాగే నీరు శరీరంలోని అనేక రుగ్మతలను రూపుమాపుతుందన్నారు. విద్యపై ఆసక్తి, ఏకాగ్రత పెరగడానికి తగినంత నీరు తాగడం ఎంతో అవసరమన్నారు. శరీర సమతాస్థితిని పరిరక్షిస్తూ, ఆరోగ్యానికి నీరు ఎంతో అవసరమన్నారు. పాఠశాల విద్యార్థులు తమ వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, తద్వారా ఆరోగ్యభారతావనిని నిర్మించడం సాధ్యపడుతుందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే చర్యల్లో భాగంగా స్టీల్ బాటిల్స్ అందించడం జరుగుతోందన్నారు. హెచ్‌పిసిఎల్ రిఫైనరీ పరిధిలోని జీవీఎంసీ పాఠశాలల విద్యార్థులకు 6వేల మంచినీటి సీసాలను అందిస్తున్నామన్నారు.కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమీషనర్ ఎం.ఎం నాయుడు, పాఠశాల సిబ్బంది, హెచ్‌పిసిఎల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాడేరు ఏజెన్సీ పరిధిలో కోవిడ్ వాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్

**పాడేరు ఏజెన్సీ వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధికారులకు మరియు సిబ్బంది యావన్మందికి కి ముఖ్య గమనిక....**

పాడేరు : నేడు శనివారం పాడేరు ఏజెన్సీ పరిధిలో లికోవిడ్ వాక్సిన్ స్పెషల్ డ్రైవ్‌లి నిర్వహించబడుతుంది.ఇందులో భాగంగా కోవిషీల్డ్ మరియు కోవాక్సిన్ 16000 డోసులు అన్ని ఆరోగ్య కేంద్రాలకు ఈ రోజు పంపిణీ చెయ్యడం జరుగుతుంది.మీ మీ ప్రాంతాల్లో ఉన్న మొదటి మరియు 2 వ డోసుకు కి అర్హులైన వారి జాబితాను ఈ రోజే సిద్ధం చేసుకొని వాక్సినేషన్ డ్రైవ్ ప్రతి సచి వాలయంలో జరిగే విధం గా తగిన సూక్ష్మ ప్రణాలికను తయారు చేసుకొని మీకు ఇవ్వబడిన మొత్తం కోవిడ్ వాక్సిన్ రేపు సాయంత్రం లోగా ఖర్చు చేయవలెను. వాక్సినేషన్ డ్రైవ్ ని తొందరగా ప్రారంభించడానికి మరియు సాయంత్రం 5 గంటల లోగా పూర్తి చెయ్యడానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవలెనని తెలుపడమైనది. ముందుగా రిజిస్టర్ చేసిన పిమ్మట వాక్సిన్ ఇవ్వవలెను. సంతలలోను, డిగ్రీ కాలేజీలను టార్గెట్ గా చేసుకొని శత శాతం వ్యాక్సినేషన్ అగునట్లు చూడవలెను మరియు అన్ని ఎన్.జి.ఓ గ్రూపుల సహకారం తీసుకొని శత శాతం వ్యాక్సినేషన్ పూర్తిచేయాలని తెలుపడమైనది.

విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించు సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకొనబడును.

# పింఛన్లు అందనివారు తనను సంప్రదించండి

**- వైసీపీ సమన్వయకర్త కెకె.రాజు**



విశాఖపట్నం : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినటువంటి వృద్ధాప్య, వితంతు, తదితర పింఛన్లు అందనివారు తనను సంప్రదిస్తే లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తానని నెడ్క్యాప్ ఛైర్మన్, వైసిపి ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కే కే రాజు హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం ఆయన 48 వ వార్డులోని శ్రీనివాస్ నగర్, తదితర ప్రాంతాలను పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిజాయితీగా పారదర్శకంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్కు దక్కుతుందన్నారు. త్వరలో ఎగ్జిక్యూటివ్ రాజధాని విశాఖకు రానున్న రీత్యా నగరాన్ని మురికివాడల రహితంగా తీర్చిదిద్దడానికి జగన్ కృషి చేస్తున్నారని కొనియాడారు. జీవీఎంసీ ఎన్నికలను గత ప్రభుత్వం జరపకుండా వాయిదాలు వేసిందని, కానీ వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు జరిపించి జీవీఎంసీ పీఠాన్ని కైవసం చేసుకుందన్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డుల లోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఆయా సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఇన్చార్జి ఏసిపి విజయ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఆరోగ్యశాఖ, జీవీఎంసీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేయటమే లక్ష్యం



మద్రిపాలెం : వైసీపీ ప్రభుత్వ హయాంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేయటమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ .జగన్ లక్ష్యమని జీవీఎంసీ 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ అన్నారు. ఈ మేరకు వృద్దులు , వితంతవులు , వికలాంగులకు నూతనంగా మంజూరైన పెన్షన్ లను శుక్రవారం నేరుగా లబ్ది దారుల వద్దకి వెళ్లి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బర్కత్ అలి మాట్లాడుతూ ప్రతి నెల ఇస్తున్న పెన్షన్ లు ఇస్తు అదనంగా కొత్త పెన్షన్ లు ఇచ్చి అనేక సంక్షేమ పథకాలను ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్న వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కి ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. వార్డు లో నూతన పెన్షన్ లు మంజూరు కు కృషి చేసిన ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త ,నెడ్కప్ రాష్ట్ర ఛైర్మన్ కె. కె.రాజు కి దన్యవాదాలు తెలియజేశారు.

పెన్షన్ లు తొలగిస్తున్నారని ప్రతిపక్షాలు పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని వీటిని ప్రజలు నమ్మవద్దని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పై నమ్మకముంచాలని కోరారు. కార్యక్రమంలో సి.ఒ.దొర , వార్డు నాయకులు బాబ్జీ,రామారావు, పాత్రుడు, సిటీ సంయుక్త కార్యదర్శి అబ్బాస్, సచివాలయ సిబ్బంది,వాలంటరీ సిబ్బంది, అర్.పి. లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ పంపిణీ ...



మాధవధార : ఉత్తర నియోజక వర్గం జీవీఎంసీ 50వ వార్డు కార్యాలయంలో అర్హులైన 65 మంది పెన్షన్ లబ్ధిదారులకు వివిధ రకాల పెన్షన్ లను వార్డు కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ మెంబర్ వావిలపల్లి ప్రసాద్ శుక్రవారం పంపిణీ చేసారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్క లబ్దిదారుడిని గుర్తించి వారికి సంక్షేమ ప్రతి ఫలాలను సచివాలయ వ్యవస్థ ద్వారా అందిస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక నూతన వరవడిక సృష్టించారని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా అందేటట్టు చేసిన గ్రామ వార్డు సచివాలయ మరియు వాలంటీయర్ సిబ్బందిని ఆయన అభినందించారు. నేడు సచివాలయ వ్యవస్థ ద్వారా ఏ ఒక్కలబ్దిదారుడి నుండి కూడా ఒక్క రూపాయి లంచం లేకుండా నిష్పక్షపాతంగా నేడు కొత్త పెన్షన్లు అందించడం జరిగిందని భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి సంక్షేమ ఫలాన్ని కూడా ఇదే విధంగా ప్రజలకు అందించాలని సూచించారు.

కార్యక్రమంలో వార్డ్ నాయకులు పప్పల సునీత గారు, బగాది విజయ్ కుమార్ , పైడి కృష్ణా రావు మాస్టర్, పొన్నాడ అప్పారావు మాస్టర్, కూర్మారావు , రామారావు , శివరాం , వేణు గారు, రమణ , పొన్నాడ రాంబాబు , పేడాడ సత్యనారాయణ , సోనీ మాలతీ , సరస్వతి , ఉదంతరావు , ధవళ నారాయణ రావు , మురళి, సనపల నారాయణ రావు, వెల్ఫేర్ సెక్రటరీస్ రమ్య హరిత , జ్యోతి లక్ష్మి, వాలంటీర్స్ మరియు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కోవిడ్ మూడో వేవ్ ముప్పు తప్పితే కౌంటర్లలో సర్వదర్శనం టోకెన్లు

**- డయల్ యువర్ ఈవోలో టిటిడి ఈవో డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి**



తిరుమల: కోవిడ్ మూడో వేవ్ ముప్పు తప్పితే తిరుపతిలోని కౌంటర్లలో సర్వదర్శనం టోకెన్లు జారీ చేస్తామని టిటిడి ఈవో డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్యభవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఇందులో పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానాలు ఇచ్చారు.

1. మల్లికార్జున - అనంతపురం

ప్రశ్న: **అక్టోబరు 7న ఎంఎల్‌ఏ సిఫార్సు లేఖపై శ్రీవారి దర్శనానికి రావచ్చా ?**

**ఈవో** : రావచ్చు.

2. భానుప్రకాష్ - చిత్తూరు

ప్రశ్న: **తిరుమల అఖిలాండం వద్ద ఉన్న టెంకాయల కౌంటర్ వద్ద కర్పూరం నాణ్యత సరిగా లేదు ?**

**ఈవో** : పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

3. కేశవాచారి - మదనపల్లి

ప్రశ్న: **కోసువారిపల్లి ఆలయం టిటిడి పరిధిలోకి తీసుకుని 12 సంవత్సరాలు అయ్యింది. రాజగోపురం, పుష్కరిణి లేదు, దాతలు స్థలం ఇచ్చారు. ముదివేడు క్రాస్‌లో టిటిడి ఆలయం అని బోర్డు లేదు ?**

**ఈవో** : త్వరలో అభివృద్ధి పనులు, అర్చిల నిర్మాణం చేపడతాం. ఆలయానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాం.

4. జయకృష్ణ - నెల్లూరు

ప్రశ్న: **ఎస్ఎస్‌డి టోకెన్లు లభ్యం కావడం లేదు ?**

**ఈవో** : సెప్టెంబరు 25న అక్టోబరు 31వ తేదీ వరకు ఎస్ఎస్‌డి టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేశాం. గంటలోపే అయిపోయాయి. నవంబరులో కోవిడ్- 19 మూడో వేవ్ ముప్పు లేదనుకుంటే కొన్ని టోకెన్లు కౌంటర్లలో ఇస్తాం.

5. వెంకటేశ్వర్లు - నెల్లూరు

ప్రశ్న: అన్నప్రసావం ట్రస్టుకు విరాళం ఎలా ఇవ్వాలి ?

**ఈవో** : టిటిడి అధికారులు మిమ్మల్ని సంప్రదించి వివరాలు తెలియజేస్తారు.

6. ఉమేష్ - హైదరాబాద్

ప్రశ్న: గీతా పారాయణం కార్యక్రమాలను సిడిల రూపంలో విడుదల చేయండి ?

**ఈవో** : గీతా పారాయణం శ్లోకాలను త్వరలో పుస్తకరూపంలోకి, సిడిల రూపంలోకి తీసుకొస్తాం. టిటిడి వెబ్‌సైట్లో పెడతాం. అక్టోబరు 11న ఎస్వీబీసీ కన్నడ, హిందీ ఛానళ్లు ప్రారంభించి ప్రసారం చేస్తాం.

7. రవీంద్రరెడ్డి - కర్నూలు

ప్రశ్న: మా గురువుగారు శ్రీవారిపై కీర్తనలు రాశారు. పరిశీలించండి ?

**ఈవో** : టిటిడికి పంపండి. పండితుల కమిటీ వాటిని పరిశీలించి బాగుంటే ముద్రిస్తాం.

8. శాంతకుమార్ - హైదరాబాద్

ప్రశ్న: బ్రహ్మోత్సవాల్లో శ్రీవారి సేవకు స్లాట్ అయిపోయింది.

**ఈవో** : బ్రహ్మోత్సవాలు ఏకాంతంగా నిర్వహించనుండడం వలన 600 మందికి మాత్రమే ఆన్‌లైన్‌లో స్లాట్ విడుదల చేశాం. 10 నిమిషాల్లో సేవకులు స్లాట్ మొత్తం బుక్ చేసుకున్నారు.

9. గోపి -తిరుపతి

ప్రశ్న: తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు, శుక్రవారం అమ్మవారి అభిషేకం ఎస్వీబీసీలో ప్రత్యక్ష ప్రసారం చేయాలి.

**ఈవో** : చర్యలు తీసుకుంటాం.

10. ప్రభు - చెన్నై

ప్రశ్న: గ్రామాల్లోని వారికి కోవిడ్ వ్యాక్సిన్ రెండు డోసుల సర్టిఫికెట్ రావడం లేదు.

**ఈవో** : వ్యాక్సిన్ వేసుకున్నవారికి తప్పకుండా వస్తుంది లేదా 72 గంటల ముందు కోవిడ్ నెగిటివ్ సర్టిఫికెట్ తీసుకురావాలి.

11. నాగరాజు - హైదరాబాద్

ప్రశ్న: నాదనీరాజనం వేదికపైకి ఈగలు వస్తుండటం వల్ల ప్రవచనకర్తలకు ఇబ్బందిగా ఉంది. టిటిడి కాల్ సెంటర్లు, అధికారుల మెయిల్ ఐడిలు ఇతర సమాచారాన్ని ఎస్వీబీసీలో ప్రతిరోజు అందించాలి. ఇంటర్నెట్ లేనివారికి ఆన్‌లైన్‌లో దర్శనం టికెట్లు పొందడం ఇబ్బందిగా ఉంది.

**ఈవో** : నాదనీరాజనం వేదికపైకి ఈగలు రాకుండా చర్యలు తీసుకుంటాం. టిటిడి కాల్ సెంటర్లు, అధికారుల మెయిల్ ఐడిలు ఎస్వీబీసీలో అందించే ఏర్పాటు చేస్తాం. కోవిడ్ పూర్తిగా తగ్గాక కౌంటర్ల ద్వారా సర్వదర్శనం టికెట్లు అందిస్తాం.

12. డా.నాగేశ్వరరావు - హైదరాబాద్

ప్రశ్న: ఎస్వీబీసీ ద్వారా జ్యోతిష్యశాస్త్రంపై శిక్షణ ఇవ్వాలి.

**ఈవో** : పరిశీలిస్తాం.

13. క్రిష్ణవేణి -చిత్తూరు, పద్మావతి - తూర్పుగోదావరి, నరేష్ - నిజామాబాద్

ప్రశ్న : ఎస్వీబీసీలో శతమానం భవతి కార్యక్రమానికి పిల్లల ఫొటోలు పంపినా ప్రసారం కావడంలేదు.

**ఈవో** : ఆ కార్యక్రమం సమయానికంటే అత్యధికంగా ఫొటోలు వస్తుండడం వల్ల అందరికీ అవకాశం రావడం లేదు. ప్రత్యామ్నాయ ఆలోచనలు చేస్తాం.

14. గోవిందరాజులు - చెన్నై, హరినాథ్ - మదనపల్లి

ప్రశ్న : సప్తగిరి మాస పత్రిక అందడం లేదు.

**ఈవో** : సాంకేతిక కారణాల వల్ల కొంత కాలం పాటు పత్రిక ముద్రణ ఆగింది. త్వరలోనే పోస్టల్ ద్వారా పంపే ఏర్పాట్లు చేస్తాం.

15. నాగేంద్ర - హైదరాబాద్

ప్రశ్న : అక్టోబరు 8వ తేదీకి రూ.300/- దర్శనం టికెట్లు బుక్ చేశాం. అకౌంట్ నుండి డబ్బు కట్ అయ్యి టికెట్లు బుక్ అయినట్లు మెసేజ్ వచ్చింది. తరువాత మూడు రోజులకు టికెట్లు బుక్ కాలేదని మెసేజ్ వచ్చింది. ట్రైన్ టికెట్లు బుక్ చేసుకున్నందున మమల్ని దర్శనానికి అనుమతించాలి.

**ఈవో** : ఐటి విభాగంవారు మీతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటారు.

16. నాగార్జున - అమలాపురం

ప్రశ్న : సర్వదర్శనం టికెట్లు పోస్టాఫీస్‌లో ఇచ్చే ఏర్పాట్లు చేయాలి.

**ఈవో** : కోవిడ్ నేపథ్యంలో ఇది సాధ్యం కాదు.

17. వెంకటేశ్వర్లు

ప్రశ్న : వ్యాక్సిన్ రెండు డోసులు వేసుకున్న వృద్ధులకు నేరుగా సర్వదర్శనం కల్పించాలి.

**ఈవో** : కోవిడ్ నేపథ్యంలో ఈ ప్రతిపాదన సాధ్యం కాదు.

18. సోమయాజులు - కొత్తపేట

ప్రశ్న : నాదనీరాజనం వేదికపై మా అమ్మాయికి నృత్యం చేసే అవకాశం కల్పించండి.

**ఈవో** : తప్పకుండా అవకాశం కల్పిస్తాం.

19. ఉషా - కాంచీపురం

ప్రశ్న : బ్రహ్మోత్సవాల్లో స్వామివారి గరుడ సేవ చూడటానికి అవకాశం కల్పించండి.

**ఈవో** : కోవిడ్ వ్యాప్తి కట్టడి కోసం ఈ సారి కూడా బ్రహ్మోత్సవాలు ఏకాంతంగానే నిర్వహిస్తున్నాం. శ్రీవారి వాహనసేవలు ఎస్వీబిసి ద్వారా ప్రత్యక్షప్రసారం చేస్తాం.

**20.** శ్రీలక్ష్మి - తిరుపతి

ప్రశ్న : తిరుమలలో సాయంత్రం 5 గంటల తరువాత గదులు ఇవ్వమని చెప్పారు.

**ఈవో** : అలాంటిది ఏమి లేదు. గదుల లభ్యతను బట్టి ఎప్పుడైనా తీసుకోవచ్చు. సమస్య ఉంటే టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయాలి.

# జిమ్సర్ వైద్య కళాశాల పట్టభద్రుల దినోత్సవం

## 111 మంది విద్యార్థులకు ఎమ్‌బిబిఎస్ డిగ్రీలు ప్రదానం





విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రిసెర్చి (జిమ్సర్) వైద్యకళాశాల 2015-16 బ్యాచ్ ఎమ్.బి.బి.ఎస్. విద్యార్థుల పట్టభద్రుల దినోత్సవాన్ని శుక్రవారం వైద్యకళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మొత్తం 111 మంది వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు వైద్య డిగ్రీలను అందుకున్నారు.

గ్లోబల్ హస్పటల్స్ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ రవీంద్రనాధ్ కంచర్ల ముఖ్య అతిధిగా హజరై పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగించారు. కరోనా తరువాత వైద్య, ఆరోగ్య రంగం సమూలనంగా మారిపోయిందన్నారు. ముఖ్యంగా తక్కువ సమయంలోనే వేక్సిన్‌ల తయారీ టెలీమెడిసిన్ వాడకం, సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకోవడంలో వైద్యులు వేగంగా స్పందించారని తెలిపారు. వైద్య విద్యార్థులు భవిష్యత్తులో డిజిటల్ పరిజ్ఞానాన్ని విధిగా పెంచుకోవాలని లేని పక్షంలో వెనకబడి పోతారని తెలిపారు. వైద్య రంగంలో సాధిస్తున్న పురోభివృద్ధి కారణంగా మనిషి ఆయిర్ధాయం 100 సంవత్సరాలుగా ఉంటుందని అదేసమయంలో వైద్యుల బాద్యతలు పెరుగుతాయన్నారు. మానవ జన్యువులు ఎడిటింగ్‌లో ఎప్పటికీ అలుపు లేని సైనికులును కొన్ని దేశాలు సిద్ధం చేస్తున్నాయని, జీన్ సీక్వెన్సింగ్ ద్వారా కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందే గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

తమ గ్లోబల్ హస్పటల్స్ ద్వారా ఏటా 3 వేల కాలేయ మార్పిడి చికిత్సలు చేస్తున్నామని ఇంకా నిపుణుల కొరత ఉందన్నారు. తన వంతు బాధ్యతగా వైద్య పరిశోధనలకు ఆస్తిలో రూ. 350 కోట్ల రూపాయలు కేటాయించామని తెలిపారు. గీతం వైద్య కళాశాల, ఆస్పత్రికి నైపుణ్య సహకారం అందించటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ దేశంలోని వైద్య కళాశాలలో వైద్య పరిశోధనలు శాతం పెరగాల్సి ఉందని ముఖ్యంగా కోవిడ్-19 అనుభవాలతో భవిష్యత్తులో ఎదురయ్యే కరోనా తరహ మహమ్మారులను సమర్ధంగా ఎదుర్కోవాలన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో వైద్య విద్యను అందించాలన్నది తమ లక్ష్యం అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ విశ్వవిద్యాలయం ప్రగతిని వివరించారు. ఈ ఏడాది నుంచి గీతంలో వైద్య పి.జి. కోర్సుల నిర్వహణకు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అనుమతించిందని తెలిపారు. జిమ్సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.వి.రావు మాట్లాడుతూ వైద్య విద్యలో వస్తున్న మార్పులను వివరిస్తూ యువ వైద్యలు నిరంతర విద్య ద్వారా తమ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. రోగులు చెప్పేది ఓపికగా వినడం ద్వారా 90 శాతం రోగ లక్షణాలను తెలుసుకోవచ్చు నన్నారు.

జిమ్సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.జ్యోతిపద్మజ వార్షిక నివేధికను సమర్పించారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, కార్యదర్శి ఎమ్.భరద్వాజ, జిమ్సర్ ఆస్పత్రి సూపరింటెండెట్ డాక్టర్ ఎన్.ద్వారకానాథ్ తదితరులు పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కె.వెకంటేశ్వరరావుకు గీతం ప్రెసిడెంట్ గోల్డ్ మెడల్‌ను అందజేసారు. అలాగే ప్రధమ శ్రేణి మార్కులు సాధించిన వి.స్నేహ సుష్మిత, ధాత్రి ఛటర్జి, కె.స్రవంతి, ఎ. సాయి హృదయ సంహిత, వి.వెంకట రజిత బంగారు పతకాలను అందుకున్నారు.





---



### హౌసింగ్ ఒన్ టైం సెటిల్మెంట్ పై వారంలోగా ప్రొసీజర్స్, ఎస్ఓపిలు ఖరారు చేయాలి : సిఎస్ డా.సమీర్ శర్మ

అమరావతి :రాష్ట్రంలో గృహనిర్మాణ పధకంలో ఒన్ టైం సెటిల్మెంట్ కు సంబంధించి వారం లోగా ప్రొసీజర్స్,ఎస్ఓపి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్)ను ఫైనలైజ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.సమీర్ శర్మ అధికారులను ఆదేశించారు.శుక్రవారం అమరావతి సచివాలయంలో గృహ నిర్మాణ పధకంలో ఒన్ టైం సెటిల్మెంట్ అంశంపై సంబంధిత అధికారులతో సిఎస్ సమీక్షిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒన్ టైం సెటిల్మెంట్ కు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వారం రోజుల్లోగా అందుకు సంబంధించిన ప్రొసీజర్స్ ను,ఎస్ఓపిలను ఫైనలైజ్ చేయాలని సిఎస్ డా.సమీర్ శర్మ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో సిసిఎల్ఏ నీరబ్ కుమార్ ప్రసాద్,గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది,సెక్రటరీ పొలిటికల్ ఆర్.ముత్యాల రాజు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

### రికార్డు స్థాయిలో తలనీలాల ఆదాయం

**దుర్గమ్మకు తలనీలాల ఆదాయం రూ.7.16 కోట్లు**


విజయవాడ : విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు భక్తులు సమర్పించే తలనీలాలకు రికార్డు ధర పలికింది. వచ్చే జనవరి 1వ తేదీ నుంచి ఏడాదిపాటు తలనీలాలు సేకరించుకునేందుకు రూ.7,15,99,999 చెల్లిస్తామని తమిళనాడుకు చెందిన కేఎం ఇండస్ట్రీస్ ముందుకొచ్చింది. గత ఏడాది రూ.5.67 కోట్లు పలికిన టెండర్ ఈ దఫా రూ.7.16 కోట్లకు చేరింది.

---

## వైద్య సిబ్బంది సంఖ్యలో దేశంలోనే టాప్ విశాఖ కేజిహెచ్

- డాక్టర్ల సంఖ్యలో నాల్గవ స్థానంలో ఏపి
- గాంధీ జయంతి రోజున క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్)కు శ్రీకారం
- స్వచ్ఛ నౌకాశ్రయంగా విశాఖపోర్టుకు గుర్తింపు రాష్టానికే గర్వకారణం
- అత్యాధునిక హంగులతో డిజిటల్ హబ్ గా విశాఖ
- రాష్ట్రపతి రాంనాధ్ కోవింద్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు
- జపాన్ కు కాబోయే ప్రధానమంత్రి ఫుమియో కిషిడాకు శుభాకాంక్షలు

**- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం : జిల్లా ఆసుపత్రులలో పనిచేస్తున్న నర్సింగ్ మరియు పారామెడికల్ సిబ్బంది సంఖ్యలో విశాఖ కేజిహెచ్ దేశంలోనే మెదటి స్థానంలో నిలిచిందని నీతి అయోగ్ విడుదల చేసిన ఐపిహెచ్ ఎస్ (ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్గాండర్ట్స్) నివేదిక వెల్లఢించిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఆసుప్రతుల్లో పనిచేస్తున్న డాక్టర్ల సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో నాల్గవ స్థానంలో నిలిచిందని నివేదిక పేర్కొందని అన్నారు. ప్రజారోగ్యంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్దికి ఈ నివేదికలే తార్కాణాలని అన్నారు. జిల్లా ఆసుపత్రుల్లో పనిచేస్తున్న డాక్టర్ల సంఖ్యలో దేశం సగటు 0.86% కాగా ఆంధ్రప్రదేశ్ లో ఈ సగటు 1.39%గా ఉందని అన్నారు. పారామెడికల్ సిబ్బంది సంఖ్యలో దేశం సగటు .154% కాగా ఏపిలో 2.33%గా ఉందని అన్నారు. రాష్ట్రంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచే "క్లీన్ ఆంధ్రప్రదేశ్-జగనన్న స్వచ్ఛ సంకల్పం" కార్యక్రమాన్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2 న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంబించ నున్నారని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు విజయవాడలో 2600 చెత్త సేకరణ నూతన వాహణాలను లాంఛనంగా ప్రారంభించనున్నారని అన్నారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్దికి మే నెలలో ప్రణాళిక సిద్ధమయ్యిందని జూన్ నెలలో టెండర్ల ప్రక్రియ ప్రారంభమయ్యిందని అన్నారు. 2205 కోట్ల రూపాయలతో 8212 కిలోమీటర్ల మేర రహదారులకు మరమ్మత్తులు, 6400 కోట్ల రూపాయలతో 2500 కిలోమీటర్ల మేర కొత్త రోడ్ల నిర్మాణం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. స్వచ్ఛ నౌకాశ్రయాల కేటగిరీలో విశాఖపోర్టు దేశంలోనే మూడవ స్థానంలో నిలవడం రాష్ట్రానికే గర్వకారణమని ఈ మేరకు పోర్టు ట్రస్టు అధికారులకు ఉద్యోగులకు ట్విట్టర్ వేదికగా విజయసాయి రెడ్డి అభినందనలు తెలియజేసారు. పోర్టు లోపలేకాక పరిసర ప్రాంతాల్లోకూడా పారిశుధ్య కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టడంతో కేంద్ర పోర్టులు, షిప్పింగ్, వాటర్ వేస్ మంత్రిత్వ శాఖ క్లీనెస్ట్ పోర్టు అవార్డు విశాఖపోర్టుకు వరించిందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర పరిపాలనా రాజధాని విశాఖ డిజిటల్ హబ్ గా అవతరింస్తోందని ఈ మేరకు కాన్సెప్ట్ సిటీ, మార్కెట్ ప్లేస్ మేనేజ్ మెంట్, ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ పార్కు, ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్శిటీ, హైఎండ్ స్కిల్ యూనివర్శిటీ అమెరికన్ కార్నర్ వంటి హంగులెన్నో చేకూరాయని పేర్కొన్నారు. దేశ ప్రథమ పౌరుడు, రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు ట్విట్టర్ వేదికగా విజయసాయి రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అంకిత భావంతో దేశానికి మీరు చేస్తున్న సేవలు కొనసాగాలని, మానవతకు ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. జపాన్ దేశపు కాబోయే ప్రధాని ఫుమియో కిషిడాకు శుభాకాంక్షలు తెలియజేసారు. మీ నాయకత్వంలో భారత్ జపాన్ దేశాల బంధం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని పేర్కోన్నారు.

---

## యాదవ కులస్తులు విద్య, సామాజిక, ఆర్ధిక, రాజకీయంగా బలోపేతం చెందాలి

*- తాడేపల్లి లో యాదవ కులస్తుల ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న నగర మేయర్*



విశాఖపట్నం : రాష్ట్రంలో యాదవ కులస్తులు సామాజికంగా, విద్యాపరంగా, ఆర్ధికంగా, రాజకీ యంగా బలోపేతం చెందాలని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పిలుపుని చ్చారు. విజయవాడలో తాడేపల్లి వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ కుమార్, ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, నీటిపారుదల శాఖ మాత్యులు అనిల్ కుమార్ యాదవ్ కేంద్ర కార్యాలయం ఇన్చార్జ్ అక్కిరెడ్డి, శాసన మండలి సభ్యులు జంగం కృష్ణమూర్తి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన 13 జిల్లాల యాదవ కులస్తుల ఆత్మీయ సమావేశం లో శుక్రవారం విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి పాల్గొన్నారు.

ఈ ఆత్మీయ సమావేశంలో నగర మేయర్ మాట్లాడుతూ యాదవ కులస్తులకు ఎప్పుడూ జరగని ఇటువంటి యాదవ కులస్తుల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసినందుకు అధ్యక్షత వహించిన గౌరవ సభ్యులకు మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. యాదవ కులస్తులు అన్ని రంగాల్లో ఎలా అభివృద్ధి చెందాలి, సామాజికంగా, రాజకీయంగా, ఆర్ధికపరంగా ఏ విధంగా బలోపేతం చెందాలి , రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు లో భాగంగా యాదవ కులస్తులు చైతన్యంతో ప్రభుత్వానికి ఎటువంటి సహకారం అందించాలి, ఎటువంటి ప్రోత్సాహకాలను పొందాలి, మేధావులైన పలు యాదవ కులస్తుల నాయకులు ప్రభుత్వంలో పలు పదవులు పొంది ఈ రాష్ట్రానికి ఎటువంటి సహాయ సహకారాలు అందించాలి, ఎదుగుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా పరంగా ఎటువంటి సదుపాయాలు ప్రభుత్వం నుండి పొందాలి అనే అంశాలపై అధ్యక్షత వహించిన గౌరవ సభ్యులు తీసుకున్న నిర్ణయాలు చాలా గొప్పవని మేయర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి యాదవ కులస్తులను గుర్తించి పలు పదవులు ఇచ్చి, యాదవ కులస్తులు అన్ని రంగాల్లో మరింత బలోపేతం చెందాలనే ధృఢసంకల్పంతో ఉన్నారని ఈ ఆత్మీయ సమావేశంలో తెలిపినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

*2024 వ సంవత్సరంలో ఎన్నికల్లో వైయస్సార్ సిపి అధికారంలోకి తప్పకుండా వస్తుందని, అప్పుడు రాష్ట్రంలో తప్పకుండా రెండు మంత్రి పదవులు, విశాఖపట్నం జిల్లాకు రెండు ఎమ్మెల్యే పదవులు, ఒక ఎంపీ పదవిని తప్పకుండా మన ముఖ్యమంత్రి వర్యులు కల్పిస్తారని ఆశిస్తూ ఈ ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన గౌరవ సభ్యులకు 13 జిల్లాల నుండి వచ్చిన యాదవ కుల సంఘాలకు మరొక సారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మేయర్ తెలిపారు..*

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com